ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 సంచిక -14 ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు - 10 వెల - రూ.. 5

Published From - Vijayawada, Srikakulam, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati

### ఏపీలోని నాలుగు జిల్లాలకు

# ధన ధాన్య యోగం

**శ్రీసత్యసాయి, అనంతపురం, అన్నమయ్య, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ధన్ ధాన్య కృషి యోజన పథకం వర్తింపు**

- వ్యవసాయ ఉత్పాదకతను పెంచడమే లక్ష్యం...
- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- సాగు ఖర్చు తగ్గించేందుకు రూ 13లోల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన ప్రధాని



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 :**

దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా

మిగతా 2లో

### రాష్ట్రంలో అంతటా

# కల్తీమయం

**విద్యాంధ్రను మద్యాంధ్రగా మార్చిన కూటమి ప్రభుత్వం..**

**మహిళలంటే కూటమి నేతలకు అస్సలు గౌరవం లేదు..**

**వైకాపా మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి..**



**విశాఖపట్నం, అక్టోబర్ 11 :**

రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. కల్తీ ప్రభుత్వమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో


మిగతా 2లో

# కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్

**తొలిసారిగా నెల్లూరులో ప్రారంభం విదేశాలలో వున్న ఫీలింగ్ వచ్చే తరహాలో ఏర్పాట్లు**

**వర్చువల్ విధానంలో ప్రారంభించిన సిఎం చంద్రబాబు**





**నెల్లూరు, అక్టోబర్ 11 :**

మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటే.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శనివారం నాడు నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా

మిగతా 2లో

### ప్రధాని మోడీతో

# రామ్‌చరణ్ దంపతుల భేటీ



2 లో

# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

**42శాతం బీసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం**

**పార్టీ నేతలతో, మంత్రులతో చర్చించిన**

**తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్ 11 :**

బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల



గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా ముందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని

మిగతా 2లో

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

**కాలుష్య నియంత్రణ అధికారులతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ చర్చలు**

**అమరావతి, అక్టోబర్ 11 :**

ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యక

- మిగతా 2లో పేజిలో



# ఏపీలోని నాలుగు జిల్లాలకు ధనధాన్య యోగం

(మొదటి పేజి (తరువాయి))

వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింప య్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం



దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు. ఏపీలోని ఆ జిల్లా వైపే సంస్థల చూపు.. ఏకంగా ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు.. దశ తిరిగినట్టే.!మరోవైపు ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజనకు ఏపీలోని నాలుగు జిల్లాలను కూడా ఎంపిక చేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, అన్నమయ్య జిల్లాలను ధనధాన్య కృషి యోజనకు ఎంపిక చేశారు. ఈ పథకంలో భాగంగా ఈ జిల్లాల్లో వ్యవసాయ ఉత్పాదకత పెంచేందుకు చర్యలు చేపడతారు. అందులో భాగంగా పంటల మళ్లింపు, పంట మార్పిడి విధానాల ద్వారా సేద్యాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రోత్సాహం అందిస్తారు. అలాగే స్థిరమైన వ్యవసాయ పద్ధతుల అనుసరణ, పంటను నిలువ చేసుకునేందుకు పంచాయతీ, మండల స్థాయిలో సౌకర్యాల కల్పనపై దృష్టి సారిస్తారు. రైతులకు ఉపయోగకరంగా ఉండేలా వారికి సులభంగా రుణాలు అందేలా చూస్తారు. రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం కూడా ఈ పథకం ఉద్దేశం.ఇక ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన అమల్లో భాగంగా ప్రతి జిల్లాకు ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ ఆఫీసర్‌గా నియమించారు. పథకం కోసం దేశంలో వ్యవసాయపరంగా తక్కువ ఉత్పాదకత ఉన్న జిల్లాలను ఎంపిక చేశారు. ఆయా జిల్లాల్లో ఉత్పాదకత పెంచేందుకు చర్యలు తీసుకుంటారు. ధనధాన్య కృషి యోజన కోసం ఆరేళ్లలో రూ.24 వేల కోట్లు కేంద్రం ఖర్చు చేయనుంది. మొత్తం 36 పథకాలను సమ్మిళితం చేసి ధనధాన్య కృషి యోజనఅమలుచేస్తారు. ఈ పథకం ద్వారా 1.7 కోట్లమంది రైతులకు ఉపయోగం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్.. ప్రారంభించిన సిఎం

(మొదటి పేజి (తరువాయి))

మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీల్లో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హోలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ.90వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. ాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానెప్పుడూ చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో





తానూ పని చేస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళు _న్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్ లో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు. సోలార్ పవర్‌తో పని చేసే దీపాలు, సీసీ కెమెరాలు, రూఫ్ సిట్టింగ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్,నెల్లూరు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, వక్ఫ్ బోర్డు చైర్మన్అబ్దుల్ అజీజ్, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మతి స్థిమితం తప్పి మాట్లాడుతున్న పేర్ని నాని

**విజయవాడ, అక్టోబర్ 11 :**

బందరులో ఓటమికి పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి బజారు రౌడీలా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్నీ నాని తీరుపై మండిపడ్డారు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధిని అనే విచక్షణ మరిచి పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. కల్తీ మద్యం కేసులోనే పేర్ని నాని అరెస్టై జైలుకెళ్లిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. బందరులో తెలుగుదేశం నాయకుల్ని తాను కంట్రోల్ చేస్తున్నా కాబట్టి పేర్ని నాని ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తమకు నేర్పిన క్రమశిక్షణ కారణంగానే తెలుగుదేశం శ్రేణులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు. టీడీపీ నాయకులు ఎక్కడ కంట్రోల్ తప్పుతారో అనే భయంతో వారిని రోజూ సముదా యించాల్సి వస్తోందన్నారు. ఇదే తీరు కొనసాగితే పేర్ని నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులతో తన్నులు తిని సానుభూతి పొందాలని పేర్ని నాని భావిస్తున్నాడేమో అంటూ ఎద్దేవా చేశారు. పేర్ని నాని ఆగడలపై న్యాయ సలహా తీసుకుని చట్టపరంగా ముందుకెళ్తున్నా మన్నారు. అతని అసత్య ప్రచారాలపై పరువు నష్టం దావా కూడా వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మొలకల చెరువు కల్తీ మద్యంపై పూర్తి విచారణ జరుగుతోందని తెలిపారు. 20 మందిలో 14 మందిని అరెస్టు చేశామని.. జనార్ధన్‌ను కూడా కష్టడిలోకి తీసుకున్నామన్నారు. కల్తీ మద్యానికి లింక్‌లో ఉన్న వైన్ షాపును సీజ్ చేశామని తెలిపారు. బెంగళూరు, ఏపీ రాష్ట్రాలలో నాలుగు టీంలు పెట్టామని.. ప్రతీ షాపుకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్లు ఇచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.



# ప్రధాని మోడీతో రాంచరణ్ దంపతుల భేటీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 :**

భారత ప్రధాని నరేంద్రమోదీని సినీ నటుడు రామ్‌చరణ్ దంపతులు కలిశారు. అనిల్ కామినేని సారథ్యంలో వరల్డ్ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధానితో సమావేశమైన చరణ్, ఉపాసన, అనిల్ కామినేనిలు లీగ్‌కు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి జ్ఞాపికతో పాటు, ప్రత్యేకంగా తయారు చేయించిన విల్లును మోదీకి అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రామ్‌చరణ్ పంచుకుంటూ, 'పీఎం మోదీజీ మార్గ నిర్దేశకత్వర, క్రీడలపై ఆయనకున్న ఆసక్తి విలువిద్యను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఉపకరిస్తుంది. అథ్లెట్స్ అందరికీ శుభాకాంక్షలు. ఈ క్రీడలో మరింత మంది వచ్చి చేరతారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు.







# రాష్ట్రంలో అంతా కల్తీమయం

(మొదటి పేజి (తరువాయి))

మీడియాతో మాట్లాడుతూ పిల్లలకిచ్చే తాగునీరు మొదలు భోజనం, ఆసుపత్రిలో మందులు, మద్యం సహా అంతా కూటమి పాలనలో కల్తీమయమైందని మండిపడ్డారు. నాడు వైయస్.జగన్ హయాంలో విద్యాంధ్రగా ఉన్న ఏపీ చంద్రబాబు పాలనలో మద్యాంధ్రగా మారిందని ఆక్షేపించారు. కల్తీ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్థమైందని.. ప్రజా కోర్టులో కూటమి నేతలకు తగిన శిక్ష ఖాయమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏ కోశాన గౌరవం లేకపోగా? చంద్రబాబునాయుడికి, టిడిపి నేతలకు మహిళల మాన ప్రాణాలంటే కూడా లెక్కలేదు. తమ ముడుపులు కోసం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కల్తీమద్యం కుంభకోణమే ఇందుకు నిదర్శనం. దేశంలోనే అతిపెద్ద కల్తీమద్యం కుంభకోణం కూటమి ప్రభుత్వ హయాంలోనే పట్టుబడింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు కూడా టీడీపీ నేతలేనని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులే ఊరూరా కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారు. అలాంటి దుస్థితి రాష్ట్ర ప్రజలకు వచ్చింది. టీడీపీ నేతలు మహిళలు, ప్రజల ప్రాణాల పట్ల బందిపోట్లు, దోపిడీ దొంగల కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నారా వారి పాలన కాస్తా కల్తీ సారావారి పాలనగా మారింది. రాష్ట్రాన్ని చీప్ మినిష్టర్ పరిపాలిస్తున్నట్టు కాక చీప్ లిక్కర్ మాఫియా పాలిస్తున్న చందంగా తయారైంది. ఇది మంచి ప్రభుత్వం కాదు.. రాష్ట్రాన్ని కల్తీ మద్యంలో ముంచే ప్రభుత్వమన్న విషయం కూడా తేలిపోయింది. ప్రజలకు అందిస్తున్నది కూడా సుపరిపాలన కాదు కల్తీపాలన అన్నది కూడా ప్రజలకు అర్థమయింది. ఇది కూటమి ప్రభుత్వ పాలన కాదు, కల్తీ ప్రభుత్వ పాలన, ప్రజలకు అందుతున్నది గుడ్ గవర్నెన్స్ కాదు.. కల్తీ మద్యాన్ని అందిస్తున్న పాలన అన్న విషయం కూడా తేలిపోయింది. వైయస్ జగన్ హయాంలో రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యాంధ్రప్రదేశ్, వైద్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలని తాపత్రయపడితే.. చంద్రబాబు నాయుడు మాత్రం నాసిరకం మధ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కారణం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరు పెరగ్గా.. కల్తీ మద్యం అమ్మకాల కోసం అయితే చంద్రబాబు ఏకంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

(మొదటి పేజి (తరువాయి))



మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

(మొదటి పేజి (తరువాయి))



ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.

# దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

## వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

**చిత్తూరు, అక్టోబర్ 11 :**

దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేద్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు. మాజీమంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరీ పోలీసులను బెదిరించడం దారుణమని ఈ సందరభంగా మంత్రి అనిత అన్నారు. అతని చర్యలు పోలీసులను అవమానించేలా ఉన్నాయన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శనివారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారికి నోటీసులిస్తామని, కేసులు పెడతామని హెచ్చరించారు.



## జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వాల్‌పోస్టర్లు విడుదల

**గుత్తి, అక్టోబర్ 11:**
గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా లో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025కి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక గుత్తి మండల శాఖ ప్రధాన కార్యదర్శి రంగనాథ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ టెస్ట్ ల వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కలుగుతుందని విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుంటారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించబడుతుందని తెలియజేశారు ఈ టాలెంట్ టెస్ట్ వల్ల విద్యార్థులలో మూఢ నమ్మకాలు పార ద్రోలి సైన్స్ ఫలితాలను వారికి తెలియజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు డేనియల్, ఓబుల్ రాజు, రవికుమార్ ఉపాధ్యాయులు ఖాజా బాషా, పోతులయ్య, సలీం, జనవిజ్ఞాన వేదిక మండల ఆర్థిక కార్యదర్శి సీతానందర్, జిల్లా నాయకులు శ్రీధర్ గౌడ్, రామచంద్ర, మండల నాయకులు రామాంజనేయులు, రవిచంద్రకుమార్ పాల్గొన్నారు.


వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

## చేనేత ఎన్‌హెచ్‌డిసి పట్టు రాయితీలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం ..**

**పెద్దపప్పూరు, అక్టోబర్ 11:**
చేనేత ఎన్‌హెచ్‌డిసి పట్టు రాయితీ పథకంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం కోరారు. పెద్దపప్పూరులో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం మాట్లాడుతూ యాడికి, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికుల ఎన్‌హెచ్‌డిసి పట్టు రాయితీ పథకంలో కొందరు అక్రమార్కులు బోగస్ సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ హెచ్‌డిసి పట్టు రాయితీ పథకంలో కొందరు అవినీతిపరులు బోగస్ సహకార సంఘాలను సృష్టించి లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఈ ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం వాటిపై విచారణ చేయడానికి ఒక కమిటీని నియమించిందన్నారు. ఆ కమిటీ అధికారులు ప్రస్తుతం చేనేత కేంద్రాల్లో విచారణ చేపడుతున్నారన్నారు. అధికారులు సక్రమంగా విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు ఈ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కాశెట్టి నారాయణస్వామి, తలారి ఈశ్వరయ్య , వడ్డీ అంజనప్ప, తలారి రామకృష్ణ , చింత హాలుకిట, గుర్రం మల్లికార్జున, గద్దె ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతా పురుషోత్తం

## బీజేపీ పట్టణ కమిటీలు ఏకగ్రీవంగా ఎంపిక

**తాడిపత్రి, అక్టోబర్ 11:**
తాడిపత్రిలోని ప్యారడైజ్ హెూటల్‌లో శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులుగా చెన్నా రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శులుగా జూటూరు ఓబిరెడ్డి, వెంకటసుబ్బయ్య, పట్టణ ఉపాధ్యక్షులుగా ఓబులేసు (వంశీ), రాజశేఖర్ రెడ్డి, నాగ మునయ్య, నాగేశ్వరరావు, ఆనంద్ రెడ్డి, ఆనంద్ రావు, పట్టణ కార్యదర్శులుగా నందగోపాల్, భాస్కర్, ఈశ్వరయ్య, చిన్న బయన్న, శివ, రంగ, ట్రెజరర్‌గా ఈశ్వర్ రాజును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అదేవిధంగా బీజేపీ తాడిపత్రి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా రంగా, బీజేపీ తాడిపత్రి పట్టణ ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా సురేష్, యువమోర్చ పట్టణ అధ్యక్షులుగా మధు, బీజేపీ తాడిపత్రి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా అమరావతి , బీజేపీ మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా అస్లాం బాషను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేతలు రంగనాథరెడ్డి, వీరభద్రయ్య, శివయ్య, శివ పాల్గొన్నారు.


బీజేపీ పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు


కమిటీలను ఎంపిక చేస్తున్న బీజేపీ నేతలు

## 13న కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ నాయకులు..**

**యాడికి. అక్టోబర్ 11:**
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మందకృష్ణ మాదిగ పిలుపునివ్వడంతో తాడిపత్రి నియోజకవర్గం పర్యటనలో భాగంగా యాడికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం నిర్వహించారు. చెన్నకేశవ స్వామి దేవాలయంలో జరిగిన ఈ సమావేశానికి యాడికి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బాలు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు , విశిష్ట అతిథులుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆదినారాయణ, ఎంఎస్‌పి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడి వరకు చిన్న సుబ్బారావు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో 13వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈనెల 17న అన్ని మండలాల తహసిల్దార్ కార్యాలయియాల వద్ద నిరసన కార్యక్రమాలు జరపాలని, 23 చలో అమరావతి భారీ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దేవరాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గాం, యాడికి మండల ఉపాధ్యక్షుడు చిరంజీవి, తాడిపత్రి నియోజకవర్గ సీనియర్ నాయకులు పుల్లయ్య, యాడికి మండల సీనియర్ నాయకులు నర్సింలు మాదిగ, సూర్యుడు, రామాంజనేయులు, సన్న రాముడు, లచ్చుంపల్లి రంగసాయి , సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఆర్పీఎస్ నాయకులు

## ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా తాడిపత్రిని మారుద్దాం

**మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ..**

**తాడిపత్రి, అక్టోబర్ 11:**
ప్రాచీన దేవాలయాలతో విరాజిల్లుతున్న తాడిపత్రిని ది టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా చేసుకునేందుకు ప్రజలు సహరించాలని మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కోరారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో దక్షిణ కాశీగా పిలువబడుతున్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరీ దేవిని శనివారం జేసీ ప్రభాకర్ రెడ్డి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీకమాసం ఉత్సవాలంటే తాడిపత్రి వైపు చూసేలా చేద్దామన్నారు. కార్తీకమాసం ఉత్సవాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దేవస్థాన కమిటీకి సూచనలు ఇచ్చారు. దేవస్థానాన్ని విద్యుత్ దీప కాంతులతో సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కార్తీకమాసం ఉత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, స్వచ్ఛందంగా సేవ చేయాలని కోరారు. కార్తీకమాసం ఉత్సవాలు 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నయని తెలిపారు.


శ్రీరాజరాజేశ్వరీ దేవికి పూజలు చేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి


శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

## అందరూ కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరేద్దాం

**యువనేత గుమ్మనూరు ఈశ్వర్..**

**గుత్తి, అక్టోబర్ 11:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ం అందరూ కలిసికట్టుగా పనిచేసి మన జెండా ఎగరేద్దాం అని గుమ్మనూరు ఈశ్వర్‌అన్నారు. గుత్తి పట్టణ టిడిపి కార్యాలయంలో ముఖ్యమైన కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఆదేశించిన ఏపని అయినా నియోజకవర్గంలో సూపర్ సక్సెస్ చేసామన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని కూడా ప్రజల్లో తిరిగి ఖచ్చితంగా విజయవంతం చేసి మరొక్కసారి మన నియోజకవర్గం సత్తా ఏంటో మళ్లీ చూపించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. దగ్గర్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా కష్టపడి పనిచేసి మన జెండా ఎగురవేద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎవరైతే పార్టీకి కష్టపడి పని చేశారో వారిని గుర్తించి రాబోయే స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పిస్తామన్నారు. దగ్గరుండి పార్టీ కొరకు పని చేసిన వారిని గుర్తించి సీటు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. ఈ మధ్య కూటమి నాయకులు తగువులు పడి పోలీస్ స్టేషన్ వరకు వెళ్తున్నారని, అలా ఎవరూ చేయకూడదన్నారు. కూటమిలో ఉన్నప్పుడు అందరూ సర్దుకుని వెళ్లాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కూటమి సత్తాకు ప్రత్యర్థులు నామినేషన్ వేయాలన్నా భయపడే విధంగా అందరూ కలిసిమెలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలకు గుమ్మనూరు ఈశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మనూరు ఈశ్వర్

## పంచాయతీ సమస్యల పరిష్కారంలో సర్పంచులు బాధ్యతగా వ్యవహరించాలి

**గుత్తి, అక్టోబర్ 11:**
గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని గ్రామపంచాయతీలో అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు బాధ్యతగా వ్యవహరించాలని గుత్తి, పామిడి మండలాల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం గుత్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన గుత్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కాక రెడ్డి సమస్య పరిష్కారానికి తగిన ప్రాధాన్యతను ఒకటంతో పాటు ఇతర సమస్యలను సైతం సత్వరమే పరిష్కరించేందుకు పంచాయతీల సర్పంచులు పనిచేయాలన్నారు. అందులో భాగంగానే గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కుక్కలు పందులు ఎక్కువగా ఉన్నాయని వాటిని ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన మున్సిపల్ అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆయన మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు చికెన్ శీన, మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు టైలర్ బాష, రామకృష్ణతో పార్టీ వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


టిడిపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మనూరు ఈశ్వర్

## కరువు జిల్లాగా అనంత ఎంపిక పట్ల హర్షం

**బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డి ..**

**తాడిపత్రి, అక్టోబర్ 11:**
భారతదేశంలో వంద జిల్లాలను కరువు పీడిత జిల్లాలుగా ఎంపిక చేసి, వాటిలో ఉమ్మడి అనంతపురం జిల్లాను ఎంపిక చేసి నందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి మోడీ, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లకు భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి రూరల్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకల్ రెడ్డి హాజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జంగంరెడ్డి అంకల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం ధన, ధాన్య, కృషి యోజన పథకాన్ని ప్రారంభించి భారతదేశంలో దాదాపు వంద జిల్లాలను ఎంపిక చేయడం ఆనందకరమన్నారు. భారతదేశ వ్యాప్తంగా వంద జిల్లాలను కరువు పీడిత జిల్లాలుగా ఎంపిక చేసి, ఆ జిల్లాల అభివృద్ధి కోసం 42,000 కోట్ల రూపాయలను కేటాయించినారని తెలిపారు. రాష్ట్రంలో నాలుగు కరువు పీడిత జిల్లాలు ఎంపికైనాయని, వాటిలో ఉమ్మడి అనంతపురం జిల్లాను చేర్చి జిల్లాలోని రైతులకు, బడుగు బలహీన వర్గాల అందరికీ మేలు జరిగేలా ఈ పథకం ప్రారంభించారని తెలిపారు. పశుసంపద, మత్స్యసంపద, పాడి పరిశ్రమలకు సహాయం అందజేసి, వ్యవసాయ ఆధారిత రైతులకు, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా అనేక సంవత్సరాలుగా కరువు బారినపడి, బడుగు, బలహీన వర్గాల రైతులు అందరూ కూడా జీవనోపాధికి వలస వెళ్ళేటువంటి దుస్థితి ఏర్పడిందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాను వ్యవసాయ ఉత్పాదకను పెంచే దానికోసం, పీఎం ధన, ధాన్య, కృషి సంయోజక పథకాన్ని రైతాంగానికి సంబంధించినటువంటి కాకుండా, వాటికి అనుబంధంగా ఉన్నటువంటి పాడి పరిశ్రమ, పశు సంపద, మత్స్య సంపద వాటి కోసం కూడా ఇతోధికంగా ఈ ఒక్క పథకం ద్వారా అభివృద్ధి చెందుతుందని చెప్పవచ్చునన్నారు.

ఎందుకంటే మన అనంతపురం జిల్లా కరువు జిల్లా కాబట్టి సేంద్రియ వ్యవసాయం స్థిరీకరించడం కోసం, అదే విధంగా ఈ యొక్క వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునే గిడ్డంగులు ఏర్పాటు చేసుకోవడం కోసం, ఈ పథకం ద్వారా జిల్లా రైతులు లబ్ధి పొందుతారని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయోవుల కేశవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రూరల్ అధ్యక్షుడు బీవీ శేషానంద రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ, మాజీ మండలాధ్యక్షులు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి శివ సంజీవరాయుడు పాల్గొన్నారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకాల్ రెడ్డి


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న వందేమాతరం రవీంద్ర

## గేట్స్ కళాశాలలో విద్యార్థి ఆలోచించు ప్రేరణా కార్యక్రమం

**గుత్తి, అక్టోబర్ 11:**
పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వందేమాతరం రవీంద్ర ఆధ్వర్యంలో విద్యార్థి ఆలోచించు కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వందేమాతరం రవీంద్ర ప్రసంగించారు,ఆయన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచన, మరియు జీవిత విలువలను చైతన్యపరిచారు. ఇంజినీరింగ్ విద్యార్థులలో జాతీయత, నైతిక విలువలు, మరియు విజయ దిశగా ఆలోచించే దృక్పథం పెంపొందించడానికి ఈ ప్రసంగం మార్గదర్శకం.విద్యార్థులు ఆయన మాటలతో ప్రేరణ పొంది, తమ జీవిత లక్ష్యాల వైపు దృఢంగా ముందుకు సాగేందుకు స్ఫూర్తిని పొందుతారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏవో ఇంతియాజ్ బాషా,సామాజిక గాయకులు లెనిన్ పాల్గొన్నారు.


పెన్షనర్స్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకుంటున్న రిటైర్డ్ హెడ్మాస్టర్ డానియల్

## పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

**గుత్తి, అక్టోబర్ 11:**
పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఏలు, , సభ్యత్వం గురించి తోటి సభ్యులకు సెక్రెటరీ రామ్‌మోహన్ వివరించారు. రాయల చెరువు హైస్కూల్లో హెడ్‌మాస్టర్‌గా పని చేస్తూ గతనెల పదవీ విరమణ చేసిన డేనియల్ ఉదయం స్వయంగా వచ్చి సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. ఆయనకు పెన్షనర్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి,అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణంబ, సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు మరియు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

## రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్‌కు తాడిపత్రి క్రీడాకారులు

**తాడిపత్రి, అక్టోబర్ 11:**
రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలకు శనివారం తాడిపత్రి క్రీడాకారులు ఎంపికయ్యారని కోచ్ సాంబ శివ తెలిపారు. అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ స్పీడ్ స్కేటింగ్ పోటీలలో దాదాపు 7మంది తాడిపత్రి క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించారని తెలిపారు. రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలు కాకినాడలో జరగనున్నట్లు కోచ్ సాంబశివ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను తాడిపత్రి పట్టణ ప్రజలు అభినందించారు.

## వికలత్వాన్ని శాపంగా భావించవద్దు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 11:**
వికలత్వాన్ని ఎవరు శాపంగా భావించవద్దని అలాగే వారిని చూసి అవమానించవద్దని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల ఎంపిక శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 168 మంది, ఇతర పాఠశాలల్లో 312మందిని మొత్తం 480 మందిని గుర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మేనరికపు పెళ్లిళ్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఉమ్మడి అనంత జిల్లాకు ధన- ధాన్యయోగం

**సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్..**

**ముదిగుబ్బ, అక్టోబర్ 11:**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం కల్పించిన అవకాశానికి సర్పంచుల సంఘం ఉమ్మడి అనంత జిల్లా అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ కృతజ్ఞతలు తెలిపారు.



దేశవ్యాప్తంగా "ధన ధాన్య కృషి యోజన" కోసం 100 జిల్లాలను కేంద్రం ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు స్థానం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కరువు కాటకాలకు నిలయమైన ఈ జిల్లాలకు కొత్త ఊపిరి పోసే నిర్ణయం అని పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు. పంట మార్పిడి, బహు పంటల ప్రోత్సాహం, మెరుగైన విత్తనాల సరఫరా ద్వారా దిగుబడి పెరుగుతుందని వివరించారు. వ్యవసాయ యాంత్రికరణ, పాడి%-%చేపల%-%పొట్టేలు%-%మేకల పెంపకం అభివృద్ధి చెందుతుందని అన్నారు. శీతల గిడ్డంగులు, ప్యాకేజింగ్, గ్రేడింగ్ ఆధునీకరణలపై కేంద్రం దృష్టి సారించిందని చెప్పారు. గ్రౌండ్ వాటర్ పెంపు, చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములు ఆధునీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారని వివరించారు. రైతులకు తక్కువ వడ్డీతో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు లభించే అవకాశం ఉందని భూషణ్ తెలిపారు.





పదవీ విరమణ చేసిన దాసేగౌడ్, తిమ్మప్పను సన్మానిస్తున్న వివిం పాండురంగప్ప

## పదవీ విరమణ పొందిన టీచర్లకు ఘన సన్మానం

**వివిం పాండురంగప్ప..**

**అగళి, అక్టోబర్ 11:**
సుధీర్ఘంగా ఉపాధ్యాయులుగా పనిచేసి శనివారం మధూడి ప్రభుత్వం పాఠశాలలో పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్, ఉపాధ్యాయులు తిమ్మప్పను రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా సాధికర సమితి కన్వీనర్ వి ఎం. పాండురంగప్ప సన్మానించారు.

## భూమిపూజ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

**వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్**



**అమరాపురం, అక్టోబర్ 11.**
అమరాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనంలో కాంపౌండ్, డిజిటల్ లైబ్రేరి భూమి పూజా ఆర్టీసీ బస్టాండ్ సిసి రోడ్ సూపర్ జీఎస్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కూటమి కుటుంబ సభ్యులకు , దళిత సంఘ నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పులిగుండ్లపల్లి చెరువుకు హంద్రీనీవా నీరు

**తలుపుల, అక్టోబర్ 11:**
మండలంలోని పులిగుండ్లపల్లి చెరువును హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా నదీ జలాల తో నింపేందుకు అన్ని సిద్ధం చేసినట్టు టీ డీపీ నాయకులు తెలిపారు. ఇప్పటికే రెండురోజుల పాటు జేసి బి తో పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామక్రిష్ణ రెడ్డి తన స్వంత నిధులతో పైపులు, ఇసుక, సిమెంట్ లకు 30వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ముబారక్, వీరభర్గవ రెడ్డి,వాల్మీకి సంఘం నాయకులు నరసింహులు, సాగునీటి సంఘం చైర్మన్ శ్రీరాములు, ఆదిల్ భాష, నాగరాజు, ఐటిడిపి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దాసేగౌడ్, తిమ్మప్ప సేవలు మరవలేనివి

**మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి..**

**అగళి, అక్టోబర్ 11 :**
సుదీర్ఘకాలం గత 36 సంవత్సరాలుగా దాసేగౌడ్ ,తిమ్మప్ప వేల మంది విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు ఎస్ఎంసి కమిటీ విద్యార్థిని విద్యార్థులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ కె.దాసేగౌడ్, పాఠశాల సహాయకులు హెచ్ తిమ్మప్ప ల పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిరువురు ఉపాధ్యాయ వృత్తిలో విధులు నిర్వహిస్తూ వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి డాక్టర్లు, ఇంజనీర్లు,పోలీస్ అధికారులు,బ్యాంక్ మేనేజర్లు,టీచర్లు ఇలా వివిధ రంగాల్లో స్థిరపొందడంలో విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. బదిలీలపై ఏ పాఠశాలకు వెళ్లిన ఆ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో చురుకైన పాత్ర వహించి అంకితభావంతో విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందారని



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



పదవీ విరమణ పొందిన దాసేగౌడ్, తిమ్మప్పను సన్మానిస్తున్న దృశ్యం

పేర్కొన్నారు. అలాగే ఉద్యోగ సిబ్బందితో పాటు పాత్రికేయులతో సమన్వయ సహకారాలు అందించి ఉపాధ్యాయ వృత్తికి మంచి వన్నెతెచ్చారని కొనియాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని పదవి విరమణ పొందిన వారిలో వీరికి ప్రత్యేక గుర్తింపు రావడం హర్షనీయం సంతోష దాయకం అని వారి ముఖాల్లో నవ్వులు కురిపించారు. అనంతరం వారికి ఆత్మీయ వీడ్కోలు పలికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి కిరీటాలు ధరించి ఘనంగా సన్మానించి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో పాటు రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి ఎస్ గురుమూర్తి,రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిఏ రవికుమార్, మాజీ ఎమ్మెల్సీ పిఏ బాలకృష్ణ, మండల నాయకులు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎమ్మార్ శివరాములు, సీనియర్ నాయకులు ఫ్లవర్ మర్చంట్ నారాయణప్ప,డాక్టర్ కృష్ణప్ప,గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు చట్టాలు, ఆరోగ్యంపై అవగాహన అవసరం

**కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు ..**

**బత్తలపల్లి, అక్టోబర్ 11:**
బాలికా విద్యను ప్రోత్సహిస్తూనే, వారిని చట్టాలు, ఆరోగ్యపరంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బత్తలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అవగాహన కార్యక్రమాన్ని



అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సోమశేఖర్

నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఐసీడీఎస్ ప్రాజెక్ట్, సర్వశిక్ష అభియాన్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీడీ దేవరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థినులు కేవలం విద్యలో మాత్రమే కాక, అన్ని రంగాలలోనూ పురోగమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక చట్టం, లైంగిక వేధింపుల చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిరోధక చట్టాలపై నిపుణులు విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ ద్వారా 'పోషణ్ మా'లో భాగంగా పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. గృహ హింస, మానసిక వేధింపులు, అత్యవసర ఫోన్ నెంబర్లు, బాలల హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం అధ్యక్షత వహించగా, బాలల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి, ఎస్సై సోమశేఖర్, ఐసీడీఎస్ సూపర్వైజర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టడమే ఐసీడిఎస్ ముఖ్య ఉద్దేశ్యం

**ఐసిడిఎస్ సూపర్వైజర్ కే లీలావతి..**

**అగళి, అక్టోబర్ 11:**
మండలంలోని కేజీబీవి పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా శనివారం మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలలో గెలు పొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. బాలికల సంక్షేమమే ఐసిడిఎస్ ధ్యేయం అని, మండలంలో ఏ ఒక్క అమ్మాయికి కూడా బాల్య వివాహం జరగకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలికల ఉన్నతికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే తల్లి పిల్లల మరణాలు లేని మండలముగా ముందుండాలని



పాల్గొన్న కేజీబీవీ విద్యార్థినులు



మాట్లాడుతున్న కేజీబీవీ ఎస్ ఓ నాగరత్నమ్మ

ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి పేర్కొన్నారు. కేజీబీవీ ఎస్ ఓ నాగరత్నమ్మ మాట్లాడుతూ బాలికల విద్య భవితకు వెలుగు అన్నారు. ప్రతి అమ్మాయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలు, హక్కులను కాపాడాలని అన్నారు. అమ్మాయిలు పౌష్టికాహారం తీసుకోవాలని అమీలియా లోవ అనిమీయా,లోప పోషణ పోషణ మొదల విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. అంగన్వాడి సిబ్బంది మాట్లాడుతూ అమ్మాయిలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చరవాణిని పూర్తిగా విడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ,ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజివారిపల్లి పంచాయతీ ఏర్పాటు చేయండి

**పంచాయతీ కేంద్రం 28 కి.మీ దూరం.. ఎంఎల్ఏ కందికుంటకు వినతి పత్రం..**

**తలుపుల, అక్టోబర్ 11:**
ప్రజల వద్దకే పాలన , ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులోకి అంటు పాలకులు చెప్పే మాటలు నీటి మూటలేనని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఆఖరికి పంచాయితీ కేంద్రం వెళ్లాలంటే తాము 28 కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్లాలని కొత్తపూలవాండ్లపల్లివాసులు వాపోతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలంలోని వేపమానిపేట పంచాయతీ పరిధిలోని కొత్త పూలవాండ్లపల్లి, దళితవాద, గంజివారిపల్లి, బోయపల్లి, గుర్రంగుండ్లపల్లి వాసులు పంచాయతీ కేంద్రం కు వెళ్లాలంటే సరైన దారి సౌకర్యం కూడలేక పోవడంతో, మండలకేంద్రమైన తలుపులకు వచ్చి అక్కడినుండి వేపమాని పేటకు వెళ్లాల్సి వస్తోందన్నారు. పనిమీద తాము వెళ్ళే సరికి సమయం అయిపోతుందని, సచివాలయం లో సిబ్బంది కూడా విధులు ముగించుకుని వెళ్లిపోతారని ప్రజలు వాపోతున్నారు. దీంతో పనులు జరగక తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొన్ని సార్లు రాత్రుల లో కూడా పంచాయతీ కేంద్రం లోనే ఉండాల్సి వస్తుందన్నారు. ఒక్కోసారి తాము స్థానిక సంస్థల ఎన్నికల లో ఓటు వేసేందుకు కూడా వెళ్లలేమని తెలిపారు.

**ఎమ్మెల్యేకు వినతి పత్రం..**
వేపమానిపేట గ్రామపంచాయతీని విడగొట్టి గంజివారిపల్లి కేంద్రంగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం కదిరి ఎమ్మెల్యే



ఎంఎల్ఏ కందికుంట వెంకటప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న గంజివారిపల్లివాసులు

కందికుంట వెంకటప్రసాద్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు . తమ ఇబ్బందులు గుర్తించి కొత్త పంచాయతీ నీ ఏర్పాటు చేయించాలని వందలాది మంది సంతకాలు తో కూడిన వినతి పత్రం లో కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు అనుకూలంగా నిర్ణయం వచ్చేలా చూస్తానని ఎం ఎల్ ఏ చెప్పారని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల మధుసూదన్ రెడ్డి, చిన్నకోట్ల నాగభూషణం, అక్బర్, నరేష్, ముస్తఫా, బాబా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

**అగళి, అక్టోబర్ 11:**
మండల కేంద్రంలోని బీసీ బాలర వసతి గృహ విద్యార్థులకు శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) వైద్యాధికారులు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులైనా డయేరియా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి రోగాలపై జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచనలు చేశారు. అనంతరం వైద్య పరీక్షలు చేసి రక్త పూతలు సేకరించారు. అనంతరం విద్యార్థులచే మలేరియా వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శివానంద, మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీవుల్లా, ఆరోగ్య కార్యకర్త గంగిరెడ్డి,హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

## బీసీ బాలికల వసతి గృహంలో అవగాహన కార్యక్రమం

**సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత శుభ్రతపై సూచనలు**

**ముదిగుబ్బ, అక్టోబర్ 11:**
ముదిగుబ్బలోని బీసీ బాలికల వసతి గృహంలో శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పీహెచ్సీ) సిబ్బంది విద్యార్థినీలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులైనా డయేరియా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి రోగాలపై జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచనలు చేశారు. బాలికల్లో మాసికధర్మ (పీరియడ్స్) సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవలసిన ఆహారం, ఆరోగ్య సమస్యల నివారణపై బాలికలతో సిబ్బంది చర్చించారు. అనంతరం వైద్య పరీక్షలు చేసి రక్త పూతలు సేకరించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతమ్మ, సనావుల్లా, కావేరి, లలితమ్మ, అనురాధ, శివమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

## ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

**పాల్గొన్న రొళ్ళ జెడ్పీటీసీ అనంతరాజు.**

**అగళి, అక్టోబర్ 11:**
శనివారం పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్, ఉపాధ్యాయులు తిమ్మప్పను రొళ్ళ మండలం జడ్పిటిసి ఘనంగా సన్మానించారు. అగళి మండల పరిధిలోని మధూడి, ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో దాసే గౌడ్ హెడ్ మాస్టర్‌గా, అదేవిధంగా పాఠశాల సహాయకులుగా తిమ్మప్ప గత 36 సంవత్సరాలుగా సేవలందించి శనివారం పదవీ విరమణ చేసారు. ఈ సందర్భంగా జడ్పిటీసీ అనంతరాజు వారిని వ్యక్తిగతంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు ఉపాధ్యాయులుగా విద్యారంగానికి చేసిన అద్భుతమైన కృషిని గుర్తుచేసి,వారి సేవ భవిష్యత్తు తరాల విద్యార్థులకు గొప్ప ప్రేరణ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనంతరాజు వెంట అగళి రొళ్ళ వైకాపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న జడ్పిటిసి అనంతరాజు

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవికి సన్మానం

**రజక సంఘం నాయకులు, ఉపాధ్యాయులు**

**తనకల్లు, అక్టోబర్ 11:**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవిని రజక సంఘం నాయకులు, నియోజకవర్గ రజక సాధికార కమిటీ అధ్యక్షులు మిరాశి వేమ నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిరాశి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలోకి చేరుస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రజకుల ఓట్లు వాడుకొని రజకుల్ని నమించి మోసం చేసారని మోసం చేయడం ఆయనకు కొత్తేమి కాదన్నారు. కానీ మా రజక జాతి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గల్లా మాధవి శాసనమండలిలో రజకుల ఆకాంక్ష కోసం రజకులను ఎస్సీ జాబితా లో చేర్చాలని రజకులను 18 రాష్ట్రాలలో 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్సీలుగా చేర్చారని మరి ఆంధ్ర ప్రదేశ్ లో ఎస్సి లుగా గుర్తించాలని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజకుల యొక్క మానసిక ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగం ఆరోగ్య సమస్యల పట్ల మన వాణి వినిపించి మన రజక జాతికి నిలువెత్తు నిదర్శంగా నిలిచిన ఎమ్మెల్యే మాధవి కి హృదయపూర్వక కలిసి ఆమెను దుస్సాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం సమర్పించి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో శివ శంకర్ టీచర్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన అదనపు కార్యదర్శి, దేవలూటి శంకర్ టీచర్ మార్కాపురం , శ్రీనివాస్ టీచర్ పల్నాడు జిల్లా రజక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, మీ రాశి శ్రీనివాసులు నాయకులు పాల్గొన్నారు.



గల్లా మాధవిని సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు,ఉపాధ్యాయులు

## శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**రొళ్ల, అక్టోబర్ 11:**
మండల పరిధిలోని కొత్తపా ళ్యం గ్రామంలో కొత్త తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతి శనివారం స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ అందులో భాగంగా స్వామికి గంగాజలంతో శుభ్రం చేసి వివిధ పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు నైవేద్యం తో పాటు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వరస్వామి స్వామికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజులు ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగంచేపట్టారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీవారు
ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి, భూదేవి

# నారా భువనేశ్వరికి అభినందనలు

**కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ ..**

**పెద్దకడబూరు, అక్టోబర్ 11 :**
నారా భువనేశ్వరి నారి లోకానికి ఆదర్శమని, 2025 సంవత్సరానికి డిస్టింగ్విస్ట్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైన ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం పెద్దకడబూరులో ఆమె మాట్లాడుతూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నారా భువనేశ్వరిని విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ డిస్టింగ్విస్ట్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. లండన్ లోని గ్లోబల్ కన్వెన్షన్ లో నవంబర్ 4వ తేదీన జరిగే కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి భువనేశ్వరికి ఈ అవార్డును అందించనున్నారని తెలిపారు. సామాజిక సాధికారతకు పాటుపడుతున్న వ్యక్తిగా, ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలక వ్యక్తిగా పనిచేసినందుకుగాను ఈ అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు వరించిందని తెలిపారు.


నారా భువనేశ్వరికి ప్రత్యేక అభినందనలు తెలిపిన టీడీపీ నేత నరవ శశిరేఖ

# పీకలబెట్టలో పర్యటించిన నీతి అయోగ్ టీం

## అంగన్వాడీ సేవలపై ఆరా..

**పెద్దకడబూరు, అక్టోబర్ 11 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో శనివారం నీతి అయోగ్ టీం సభ్యులు శ్రీనివాసులు పర్యటించారు. ముందుగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అందులోని 0 - 5 సంవత్సరాలలోపు పిల్లలు, గర్భిణీలు, బాలింతల వివరాలను అంగన్వాడీ కార్యకర్త రత్నమ్మను అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్నారుల బరువు, ఎత్తును పరిశీలించి నమోదు చేసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రతి నెల రావాల్సిన రేషన్, పౌష్టికాహారం, కోడిగుడ్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా 0 - 5 సంవత్సరాలలోపు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇవ్వాల్సిన సరుకులను సకాలంలో అందజేయాలని ఆదేశించారు.
అలాగే ఇక్కడి చిన్నారులను పాఠశాలలో చేరేందుకు విద్యాబుద్ధులను నేర్పి సంసిద్ధులను చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రతి నెల సకాలంలో సరుకులు అందిస్తున్నారా లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ సకాలంలో అందుతుందా అని ఆరా తీశారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన నీతి అయోగ్ టీం సభ్యులు శ్రీనివాసులు


చిన్నారుల ఎత్తును పరిశీలిస్తున్న దృశ్యం


అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు, గర్భిణులు, బాలింతల వివరాలపై ఆరా తీస్తున్న నీతి అయోగ్ టీం సభ్యులు
గర్భిణులు ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేస్తున్న శ్రీనివాసులు


ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ శివరాములు

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

**ఏఎస్ఐ శివరాములు**

**పెద్దకడబూరు, అక్టోబర్ 11 :**
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, తద్వారా ప్రమాదాల నుంచి సురక్షితంగా కాపాడుకోవాలని ఏఎస్ఐ శివరాములు సూచించారు. శనివారం పెద్దకడబూరు గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు. పరిమితికి మించి వాహనాలను వేగంగా నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాల నడిపేవారు లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. భద్రత నియమాలను పాటిస్తే చేరదలచిన గమ్యాన్ని సురక్షితంగా చేరుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం వర్ధంతి

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 11:**
బిఎస్‌పి వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతిని కర్నూలులో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కొండారెడ్డి బురుజు సర్కిల్లో ఏర్పాటు చేసిన కాన్షీరాం చిత్రపటానికి సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి జిల్లా పరిషత్ భవన్లో సభ ఏర్పాటు చేశారు . రాష్ట్ర సెక్రెటరీ మంచాల లక్ష్మీనారాయణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ మానే, రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్జె మల్లికలు, రాష్ట్ర కార్యదర్శులు మంచాల లక్ష్మీనారాయణ, చిందనూరు నాగరాజు తదితరులు పూలే, నారాయణ, గురు పెరియార్, అంబేద్కర్, కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ మానే మాట్లాడుతూ మహనీయులు పూలే సామరాజ్, నారాయణ, గురు పెరియార్, అంబేద్కర్ ఆలోచన విధానంతోనే బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేసి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించారన్నారు. బహుజన రాజకీయ శాస్త్రజ్ఞుడు ఆయన ఆలోచన విధానాన్ని పని విధానాన్ని ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీలు అందరూ ఏకమై ఓట్లు వేసుకొని రాజ్యాధికారం సాధించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమన్నారు. బహుజన యువకులు సమయం ఇవ్వండి, మేం అధికారం తెచ్చి చూపిస్తాం అని రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ అన్నారు.


కాన్షీరాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు


కాన్షీరాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

# శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ

## డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 11:**
శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం, నూనెగింజల మిషన్ ఎన్.బిహెచ్ఎం ఆధ్వర్యంలో బనవాసి వ్యవసాయ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 30 మంది రైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డా. ఎం. జాన్సన్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాల పాల్గొన్నారు. తేనెటీగల పెంపక ప్రాధాన్యత, పంటల పరాగసంపర్కంలో వాటి పాత్ర, తేనె ఉత్పత్తి ద్వారా రైతులు పొందగలిగే అదనపు ఆదాయం గురించి డా. కె. రాఘవేంద్ర చౌదరి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవీకే బనవాసి తేనెటీగల శాస్త్రీయ పెంపకం ద్వారా నూనెగింజల పంటల ఉత్పాదకత పెరుగుతుందని, రైతులు లాభదాయకమైన పంటలతో పాటు పర్యావరణ సమతుల్యతను కూడా కాపాడగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. జాన్సన్, ఏ.డి.ఆర్., ఆర్.ఏ.ఆర్.ఎస్. నంద్యాల, డా.కే రాఘవేంద్ర చౌదరి కార్యక్రమ సమన్వయకర్త కె.వి.కె బనవాసి, డా. బి. సహదేవ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్.ఏ.ఆర్.ఎస్., మారుతేరుబీ డా. కె. అశోక్ కుమార్ మరియు డా. మంజునాథ్, సైంటిస్ట్, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాలబీ డా. పి. సుజతమ్మ, కోఆర్డినేటర్, డిఏఏటిటిసి, కర్నూలుబీ శివ శంకర్, డా. ఎన్. మల్లికార్జున రావు, శ్రీ వి. రమేశ్ పాల్గొని విజయవంతం చేశారు. రైతులు చురుకుగా పాల్గొని తేనెటీగల ఉపయోగాలు, సంరక్షణ పద్ధతులపై అవగాహన పొందారు.


మాట్లాడుతున్న డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు


అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు

# కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలను సిజ్ చేయాలి

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 11:**
ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలను సిజ్ చేసే విధంగా జిల్లా విద్యాధికారులకి మంచి మనసు ఇవ్వండి అంటూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్ కృష్ణ, శేఖర్, ఆఫ్రిది, రఘు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని నవోదయ కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని జిల్లా విద్యాధికారులకి ఫిర్యాదు చేయగా విచారణ చేశారన్నారు. నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా విద్యాధికారులు స్పందించి ఎంఈఓ -1ను సస్పెండ్ చేసి మౌలిక వసతులు లేని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలు, నవోదయ కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# ఉపాధ్యాయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

**ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.**

**కోసిగి, అక్టోబర్ 11:**
ఉపాధ్యాయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్ అన్నారు.కోసిగి మండలం సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ గోనెగండ్ల మండలం గాజులదిన్నె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బసవరాజుపై విద్యార్థి తండ్రి దాడి చేయడం అమానుషమని ఆయన అన్నారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు మంచి క్రమశిక్షణలో పెట్టేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను మందలిస్తుంటారని,దానికే కాపు కాసి మరి ఉపాధ్యాయుడు పై భౌతికంగా దాడి చేయడం సరైన కాదని వారన్నారు. దాడి చేసిన వ్యక్తిపై అనేక కంప్లైంట్స్ ఉన్నాయని స్కూల్ చుట్టుపక్కల ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు వారందరూ అతనిపై కంప్లైంట్ చేశారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో పురుషోత్త,రాజు, మూర్తి, నవనీ, జానీ, మల్లేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్

# జెసిగా బాధ్యతలు చేపట్టిన నూరుల్ కమర్

**ఆదోని అక్టోబర్ 11:**
కర్నూలు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా నూరుల్ కమర్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన ఆర్థికశాఖలో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేశారు. కర్నూలు జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన నవ్య బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో నూరుల్ కమర్ జాయింట్ కలెక్టర్‌గా వచ్చారు. సర్వమత ప్రార్థనల తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్‌ను ఉద్యోగులు, అధికారులు సన్మానించారు.


పదవీ బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ నూరూల్ కమర్ . అభినందిస్తున్న అధికారులు

# దామిని యాప్ ద్వారా క్షణాల్లో మేఘ సందేశం

**డాక్టర్ కె.రాఘవేంద్ర చౌదరి..**

**ఎమ్మిగనూర్ రూరల్ అక్టోబర్ 11**
ప్రస్తుతం భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఎక్కడ ఎప్పుడు వర్షం కురుస్తుందో. ఎక్కడ మేఘ విస్ఫోటం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక చోట ఎండ వస్తే మరో చోట జోరు వాన కురుస్తోంది. పిడుగులాంటి వాతావరణ సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవడానికి వాతావరణ శాఖ ప్రత్యేక వెబ్సైట్లు రూపొందించిందని. వాటి ద్వారా మీ ప్రాంతంలో వర్షం పడుతుందా లేదా అని అంచనా వేయొచ్చని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. దామిని యాప్ ద్వారా పిడుగుల సమా చారం తెలుసుకోవచ్చు. 20 కి. మీ. నుంచి 40 కి.మీ. పరిధిలో పిడుగు పడే అవకాశం ఉంటే తెలుసుకోవచ్చు అన్నారు.
ఎరుపు:రాబోయే ఏడు నిమిషాల్లో.. . పసుపు: 14 నిమిషాల్లో.. నీలం: 21 నిమిషాల్లో పిడుగు పడేందుకు ఆస్కారం ఉన్నట్లు అని అన్నారు. సమీపంలోని ఏడబ్ల్యుఎస్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ అంచనాలు జారీచేసిందన్నారు. desweather.ap.gov.in వెబ్సైట్లో ఫోర్కాస్ట్పై క్లిక్ చేసి 24, 48 గంటల ముందస్తు వాతావరణ పరిస్థితి తెలుసుకోవచ్చు అన్నారు. 24 గంటల్లో కురిసిన వర్షపాతం, ఉష్ణోగ్రతలు కూడా తెలుస్తాయని,చరవాణులకు సందేశాలు పంపిస్తోందన్నారు. mausam.imd.gov.in వెబ్సైట్లో హెచ్చరికలు(వార్నింగ్స్), నౌకాస్టులోకి వెళ్లి జిల్లాలు, సబ్ డివిజన్ల వారీగా సమాచారం తెలుసుకోవచ్చు. పిడుగులు, వర్షాలు, ఈదురు గాలులు తదితర హెచ్చరికల వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు.



# ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

**ఆదోని అక్టోబర్ 11:**
కర్నూలు జిల్లాలో అక్టోబర్ 16వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే గౌరు చరిత స్పష్టం చేశారు. నన్నూరు గ్రామం సమీపంలో ఉన్న రాగమయూరి హిల్స్‌లో ఏర్పాటు చేసిన కమాండెడ్ కంట్రోల్ రూమ్‌లో శనివారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సాగిస్తున్న ఈ పర్యటన చాలా ప్రతిష్టాత్మకమని అన్నారు. కాబట్టి అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖలకు అప్పగించిన కార్యక్రమాలను పూర్తిచేయాలని కోరారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ మాట్లాడుతూ ప్రధాని పర్యటన కార్యక్రమానికి ఇలాంటి అడ్డంకులు లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొనే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. వాహనాలు నిలిపే ప్రదేశాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రధాని పర్యటనకు కావలసిన సభా ప్రాంగణం నిర్మాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఏ సిరి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తీసుకున్న చర్యలను సక్రమంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన అధికారి పాండియన్ అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్,


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పటేల్, ప్రధాని పర్యటన ప్రత్యేక అధికారి పాండియన్

# శ్రీశైలంలో భక్తుల రద్దీ

**శ్రీశైలం, అక్టోబర్ 11:**
శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దేశం నలుమూలల నుంచి శ్రీశైలం చేరుకున్న భక్తులు పవిత్ర పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వేకువజాము నుండే క్యూలైన్లో వేచి ఉన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.


స్వామి అమ్మవార్ల దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు



ఎస్సై రామకృష్ణయ్య

## లైసెన్స్ లేకుండా టపాకాయలు అమ్మితే కఠిన చర్యలు

**ఎస్సై రామకృష్ణయ్య ..**

**అట్లూరు. అక్టోబర్ 11:**
మండలంలో లైసెన్స్ లేకుండా టపాకాయలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అట్లూరు ఎస్సై రామకృష్ణయ్య హెచ్చరించారు. దీపావళి పండుగ దృష్ట్యా లైసెన్స్ కలిగిన వారు మాత్రమే టపాకాయలు అమ్మాలన్నారు. టపాకాయలను జనావాసాలకు దూరంగా నిల్వ ఉంచుకోవాలన్నారు. టపాకాయలు ఉంచిన ప్రాంతంలో నీరు ఇసుక నిల్వ ఉంచుకోవడంతో పాటు భద్రతాపరమైన సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే లైసెన్సు లేకుండా టపాకాయలు విక్రయించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం వంటివి తీవ్రమైన నేరమన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా లైసెన్స్ లేకుండా టపాకాయలు నిల్వ ఉంచినా, అమ్మినా తమకు సమాచారం అందించాలని అందించిన వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై రామకృష్ణయ్య తెలియజేశారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డీసీసీబీ చైర్మన్ మంచూరు ..**

**బద్వేల్ అక్టోబర్ 11:**
కడప జిల్లాల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సూచించారు.



శనివారం బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ మంచూరు నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ గురువారం రాత్రి , శుక్రవారం సాయంత్రం, రాత్రి కురిసిన వర్షం కారణంగా కడప జిల్లాలోని వంకలు, వాగు వంటి ప్రధాన వాగులలో నీటి ప్రవాహం ప్రమాద స్థాయికి చేరిందని ఆయన తెలిపారు.ప్రజలు ముఖ్యంగా వాగులు, చెరువులు, కాల్వల దగ్గరగా వెళ్లకూడదని, పిల్లలను నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉంచాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితరకూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహా స్వామికి ప్రత్యేక పూజలు

**అట్లూరు, అక్టోబర్ 11:**
అట్లూరు మండలం బద్వేల్– కడప ప్రధాన రహదారి కుంభగిరి మెయిన్ రోడ్ ఆర్చి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రతిరోజు స్వామివారికి అభి షేకం అలంకరణ విశేష పూజలు నిర్వహిస్తారు.
ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని నామాలు కొలుస్తూ భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రతి రోజు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ జెసిబి సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.



# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఉల్లి పంటను పొలంలోనే వదిలేస్తున్న రైతన్నలు ..**

**దువ్వూరు, అక్టోబర్ 11 :**
రైతే రాజు, దేశానికి రైతే వెనుముక అనే పదాలకు కొదవలేదు. ఆరుకాలం శ్రమించిన రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతు కంట కన్నీరు పెట్టిస్తున్నది. రోజురోజుకూ ఉల్లి ధర పడిపోతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితి లో ఉన్నారు. లాభాలు లేకున్నా ఫర్వాలేదు,కానీ పెట్టుబడులు వస్తే చాలు అనే ఆలోచనలో అన్నదాతలు ఉన్నారు.అష్టకష్టాలు పడి పండించిన పంటకు ఒక్కసారిగా గిట్టుబాటు ధర పడిపోవడంతో రైతులకు ఏమి చేయాలో దిక్కు తోచడం లేదు. రాష్ట్రంలోనే ఉల్లి పంట సాగులో మొదటి స్థానంలో ఉన్న ఉమ్మడి కడప,కర్నూలు జిల్లా రైతులకు ఆ ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తోంది.ధర రోజురోజుకు పతనం కావడంపై ఇదేమీ ఘోరమంటూ రైతులు లబోదిబోమంటున్నారు.ఉల్లి పంటను విక్రయిస్తే పెట్టిన పెట్టుబడి గిట్టుబాటు అవడం లేదు. పంట చేతికొచ్చే సమయంలోనే ఉల్లిగడ్డ ధర పడిపోతుందని, నిల్వ చేసుకుందామంటే పాడైపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తగ్గిన ధరలతో



ధర లేక పోవడంతో ఎర్రగడ్డలను కోసి పొలంలోనే వదిలిపెట్టిన రైతులు



ధర లేక పోవడంతో ఎర్రగడ్డలను కోసి పొలంలోనే వదిలిపెట్టిన రైతులు

ఉల్లిగడ్డను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉల్లి గడ్డల ధర క్వింటాళ్ల కు 400 రుపాయలు నుండి 500 రుపాయలకు పడిపోవడంతో పంటను రైతులు వ్యవసాయ పొలంలోనే వదిలేస్తున్నారు. కొందరు రైతులు మద్దతు ధర లేకపోవడంతో పంటను పొలంలోనే, గొర్రెలకు,పశువులకు వదిలేస్తున్నారు. పంట పండించడానికి భూమిని చదును చేసింది బయట నుండి అప్పులు చేసి పంట పండిస్తే పండిన పంట ప్రయోజనం లేక రైతులు అప్పుల పాలవుతున్నారు. దువ్వూరు మండలం దాసరి పల్లె, నీలాపురం, బాలాయపల్లె, మూడిండ్లపల్లె, మదిరేపల్లె, చిన్న సింగన పల్లె, చల్లబాసాయి పల్లె, గొల్లపల్లె, గుడిపాడు, రామాపురం, మీర్జాఖాన్ పల్లె తదితర గ్రామాలలోని రైతులు ఎకరాకు60 వేల నుంచి 70 వేల రూపాయలు పెట్టుబడి పెట్టీ అప్పులో కురుకుపోయాము అంటూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. కనీసం కూలీల ఖర్చులు కూడా రావడం లేదంటూ వాపోతున్నరు. వ్యయ ప్రయాసలకోర్చి దిగుబడిని మార్కెట్‌కు తెస్తే కోనేవారే కరువయ్యారని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. కనీసం పంట పెట్టుబడి ఖర్చులైనా వచ్చేలా చూడాలంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కూటమి సర్కార్ ఉల్లి రైతులను ఏ విధంగా ఆదుకుంటుందో వేచి చూడాలి.

# సెల్ పాయింట్ షోరూం ప్రారంభం

**ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి..**

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11:**
స్థానిక గాంధీ రోడ్డులోని విజయనగరం వీధి ఎంట్రెన్స్ లో నవీన్ సెల్ సామ్ సంగ్ పాయింట్ వారి స్మార్ట్ కేఫ్ షోరూంను శనివారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులోకి సామ్ సంగ్ సెల్ ఫోన్లు అందుబాటులోకి వచ్చాయని వీటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.సామ్ సంగ్ డిస్ట్రిబ్యూటర్ దినేష్ మాట్లాడుతూ నవీన్ సెల్ పాయింట్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు లో ఎక్స్ క్లూజివ్ సామ్ సంగ్ షోరూమ్ ఏర్పాటు చేశారని, ఇకపై ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజల సామ్ సంగ్ మొబైల్ కొనుగోలు, సర్వీస్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు. ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ షోరూమ్ కు విచ్చేసి సామ్ సంగ్ మొబైల్ డెమో పీస్ లను చూసి కొనుగోలు చేయాలని, ప్రస్తుతం దసరా, దీపావళి ప్రత్యేక డిస్కౌంట్ అందుబాటులో వుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,జోనల్ మేనేజర్ కె.రాజశేఖర్ ,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి ,బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ,కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా ,కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి ,కమల్ భాష ,నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు,తలారి రమేష్,సూర్యనారాయణ రెడ్డి,చంద్ర,మీగడ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



సెల్ పాయింట్ షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



మాట్లాడుతున్న షోరూం నిర్వాహకులు నవీన్ కుమార్ రెడ్డి

# మహిళల భద్రత కోసం పోరాడుదాం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11:**
మహిళల శాంతిభద్రత కోసం కాపాడాలని జమా అతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రఫీఖ్ తెలిపారు. ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ అధ్వర్యంలో స్థానిక ఖుబా మస్జిద్ వీధిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ప్రాంతీయ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారిని కలుపుకొని ఎంపిజే లక్ష్యాన్ని సాధించాలన్నారు. శాంతి, సమానత్వం, న్యాయం వేదాల నుండి లభించిన, ఖురాన్ నుండి లభించిన, బైబిల్ నుండి లభించినా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం దేశ,రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు, అందులో ముఖ్యమైనవి సామాజిక, న్యాయ, ఆర్థిక, రాజకీయ, నియంతృత్వ, మతతత్వ, ఫాసిస్టు ధోరణుల వల్ల సమాజం అల్లకల్లోలం అవుతోందని, ఇందులో రాజ్యాంగ సంస్థలు కూడా రాజకీయ చదరంగంలో భాగస్వాములవ్వడం కడు శోచనీయమైన విషయమన్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే నియంతృత్వ ధోరణి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి తరుణంలో ప్రజల జీవన రంగాలన్నింటా సకారాత్మక మార్పు తీసుకోరావడం కోసం చైతన్యవంతులైన ప్రజలతో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సహాయ,సహకారాలతో సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పు తీసుకుని వచ్చి ఒక సుందర సమాజం కోసం మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ అబ్దుల్ ఖదీర్, ఎంపీజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అబ్దుస్సుబహాన్, ముఖ్య అతిథులుగా ఎంపిజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం బాష, విశిష్ట అతిథిగా ఏపీసిఆర్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ ప్రసంగించగా, ఎంపిజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేఈహెచ్ రాష్ట్ర అధ్యక్షులు మమ్మద్ రఫీక్



సమావేశంలో పాల్గొన్న ప్రజలు

# దళిత రైతు పంట పొలం దున్ని కంచె ఏర్పాటు


**బద్వేల్, అక్టోబర్ 11:**
దళిత రైతు పంట పొలం దున్ని కంచె ఏర్పాటు చేసిన సంఘటన బి కోడూరు మండలం త్రంపేటలో చోటుచేసుకుంది. బద్వేల్ నియోజకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న భూ సమస్యలు, క్షేత్రస్థాయిలో రెవెన్యూ డివిజనల్ అధికారి విచారిస్తున్న మండల స్థాయిలో రెవెన్యూ అధికారుల అలసత్వం వలన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ ప్రజలు వాపోతున్నారు. ఐత్రం పేట గ్రామానికి చెందిన కొట్టం నాగయ్య అనే దళిత రైతు 1581/2 సర్వే నెంబర్ పొలం 72 సెంట్లు పత్తి పంట సాగు చేసుకుని తన భూమి పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని గత పది సంవత్సరాలుగా సాగులో ఉండగా, సిద్దు పోలిరెడ్డి, 1640/1 లో 2.65 ఎకరాల భూమి తనదని మా భూమి సాగు చేశావు కాబట్టి మీకు భూమి లేకుండా చేస్తామంటూ పోలిరెడ్డి మరియు అతని కుమారుడు నాగయ్య ను బెదిరించి గత రెండు నెలలుగా పత్తి పంటకు నీరు పెట్టనీయకుండా పొలం లేకపోవుటకు దారి ఇవ్వకుండా తన మనసులతో బెదిరిస్తూ, సర్వే చేసిన అధికారులు నాకున్న భూమి నీ పొలంలోకి కూడా వస్తుందని, నోటీసీ ఇవ్వకుండా తన మంది మార్బలంతో పొలంలోకి వచ్చి పత్తి పంట తో సహా గత రాత్రి దున్నివేసి కంచెను వేసి తన అనుకున్న పని చేశాడని దళిత రైతు నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 10 ఎకరాల భూమి కలిగిన పోలిరెడ్డి, ఉన్నతాధికారిగా ఉద్యోగం చేస్తున్న పోల్ రెడ్డి కుమారునికి ప్రభుత్వ భూమిని ఎలా మంజూరు చేశారని బాధితుడు రెవెన్యూ అధికారులను అడిగినా ఫలితం శూన్యం, రెవెన్యూ అధికారులు సర్వే ను కూడా వాళ్లకి అనుకూలంగా సర్వే చేసి ఇచ్చి, ఆన్లైన్ ఎలా చేసుకున్నా, రికార్డ్ లో ఉన్న వారికే న్యాయం చేస్తామంటూ రెవెన్యూ అధికారులు చెప్పినట్టు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలుగజేసుకొని సక్రమమైన సర్వే నిర్వహించి భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం ప్రభుత్వం , అధికారులను కోరుకుంటోంది.



# శ్రీశైలం బస్సు సర్వీసు ఏర్పాటు చేయండి

**శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌కు వినతి**

**నందలూరు, అక్టోబర్ 11:**
రాజంపేట ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం వెళ్ళు భక్తుల సౌకర్యార్థం రాజంపేట నుండి శ్రీశైలం నకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయవలసిందిగా నందలూరు లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ని కలిసి శనివారం విన్నవించారు. ఈ సందర్భంగా లయన్ మన్నెం రామ్మోహన్ మాట్లాడుతూ గతంలో రాజంపేట నుండి శ్రీశైలం వెళ్ళు భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం రాజంపేట డిపో నుండి ఉండేదని, ప్రస్తుతము ఆ సర్వీస్ రద్దు చేయడం జరిగిందని కావున రాజంపేట పరిసర ప్రజల సౌకర్యార్థం శ్రీశైలం వెళ్ళుటకు రాజంపేట నుండి బస్సును పునరుద్ధరించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై చైర్మన్ వెంటనే స్పందించి అన్నమయ్య జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారి రాము తో ఫోన్ ద్వారా సంప్రదించి రాజంపేట ప్రజల అవసరాల దృష్ట్యా శ్రీశైలంనకు బస్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ వారు బస్సుల కొరత గురించి తెలుపుగా ఇదే విషయంపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కూడా నేను చర్చించి బస్సు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలియచేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ లయన్ కుర్రా మణి యాదవ్, వాకర్ ఉప్పుశెట్టి సుధీర్, మోడపోతుల రాము, సీనియర్ లయన్ అబ్దుల్లా, లయన్ దండే ప్రకాష్, హిమగిరి యాదవ్, గంధం గంగాధర్, గండికోట కృష్ణ కుమార్, గుండు సురేష్ పాల్గొన్నారు.



పోతుకుంట రమేష్ నాయుడుకి వినతిపత్రం అందజేస్తున్న లయన్స్, వాకర్స్ క్లబ్ సభ్యులు.

# నకిలీ మద్యం గుర్తిస్తే నజరానా..

**మద్యం కుంభకోణమే కూటమి లక్ష్యం ..**
**నకిలీ మద్యంతో పేదల ప్రాణాలు గాల్లోకి ..**
**కూటమికి ప్రజాగ్రహం తప్పదు ..**
**తక్కువ ధర మద్యంలో నకిలీ, అసలు గుర్తిస్తే 10 లక్షల నజరానా ..**
**కల్తీ మద్యంపై 13న నిరసన..**
**మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి..**

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 :**
తక్కువ ధర మద్యంలో నకిలీ, అసలు గుర్తిస్తే 10 లక్షల నజరానా అందిస్తామని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కల్తీ మద్యం పై 13న వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పాలనలో తయారవుతున్న కల్తీ మద్యం పై నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సోమవారం ఎక్సైజ్ పోలీసు స్టేషను వరకు నిరసన ర్యాలీ, వినతిపత్రం అందిస్తున్నామని వివరించారు. శాంతి యుతంగా తాము నిర్వహించే ఈ కార్యక్రమానికి పోలీసులు సహకరించాలని కోరారు. మొలకల చెరువులో నకిలీ మద్యం పరిశ్రమ ప్రభుత్వ పెద్దల అండదండలతోనే జరిగిందని, ఈ కుంబకోణంలో వచ్చిన డబ్బు ఎక్కడికి వెళ్లిందో తెలియడం లేదన్నారు. మద్యం కుంభకోణంలో అరెస్టయిన వారి తరపున టిడిపి ఆస్థాన న్యాయవాది వాదిస్తారని గుర్తు చేశారు. నకిలీ మద్యం తాగితే మరణం లేదా ఆసుపత్రి పాలవుతారని వివరించారు.
యూరియా కొరత తరుణంలో యూరియా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ బ్రాండ్ తాగితే మరణం అని తెలియదా అని ప్రశ్నించారు. మందుబాబులు జాగ్రత్త పడి కొన్ని రోజుల పాటు తక్కువ ధరకు లభించే మద్యం త్రాగరాదని సూచించారు. సుమో బ్రాండ్ మద్యంలో నకిలీ, అసలు కనిపిడితే 10 లక్షల నజరానా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, నాయకులు గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన

**నందలూరు, అక్టోబర్ 11 :**
మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అందులో భాగంగా జరుగుతున్న వారోత్సవాలలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కెరియర్ గైడెన్స్ మరియు మానసిక ఆరోగ్య కౌన్సిలర్ పి నరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి, భయాందోళన, అసాధారణ ప్రవర్తన, డిప్రెషన్, యాంగ్జైటీ వంటి వివిధ మానసిక రుగ్మతలకు లోను కావద్దన్నారు. అనంతరం మానసిక ఆరోగ్య ప్రాధాన్యత గురించి ర్యాలీ నిర్వహించి చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హైమావతి, అన్నమయ్య జిల్లా కెరీర్ గైడెన్స్ ,మెంటల్ హెల్త్ కౌన్సిలర్ ఆర్ హనీఫా, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మానసిక ఆరోగ్యపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# గాండ్ల కార్పోరేషన్ నూతన కమిటీని తక్షణం నియమించండి

**అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ ..**

**అనంతపురం రూరల్, అక్టోబర్ 11 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు ప్రశంసనీయమని, అదే సమయంలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ వివిధ సామాజిక వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం హర్షనీయమని, అయితే గాండ్ల కార్పొరేషన్ కమిటీ ఏర్పాటులో జాప్యం జరుగుతోందని, వెంటనే రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ కు నూతన కమిటీని నియమించి తమ సామాజిక వర్గ గౌరవాన్ని పెంచాలని "అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటియుపిఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకాటి హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురంలోని శ్రీ విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ భవన్ లో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి.నరసింహుడు అధ్యక్షతన నిర్వహించిన అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వాకాటి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఆయనతో పాటు ఆత్మీయ అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు చీమకుర్తి రెడ్డి రమేష్, అనంతపురం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, కోశాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ, గాండ్ల తెలికుల కులస్తులు ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు.

# నకిలీ మద్యంపై సిబిఐ విచారణ జరిపించాలి

**జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కాకాణి గోవర్ధన్ రెడ్డి.**

**నెల్లూరు, అక్టోబర్ 11:**

నకిలీ మద్యంపైసిబిఐ విచారణ జరిపించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రిమరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ సంపాదన కోసం నకిలీ మద్యం తయారీ ప్రారంభించారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు హరించే హక్కు కూటమి ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. నకిలీ మద్యం తయారీ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో జరిగింది అని పేర్కొన్నారు.కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యాన్ని తయారీ చేపట్టారని, నకిలీ మద్యం బాగోతం బయట పడ్డాక కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారు అని విమర్శించారు.ఈ మాఫియా కేవలం మూడు నాలుగు ప్రాంతాలకే పరిమితం కాలేదు అనే అనుమానాలు వున్నాయి అని తెలిపారు.అసలు మద్యం బాటిల్స్ ను పోలినట్లుగా తయారీ చేయడం వెనుక అధికార పెద్దల హస్తం వుంది అని అన్నారు.ఇలాంటి మాఫియా పనులలో టిడిపీ ప్రభుత్వం ఆరితేరిపోయింది అని తెలిపారు. జయచంద్ర రెడ్డి టిడిపీ ఎమ్మెల్యే అభ్యర్థి, నేటి తంబళ్లపల్లె ఇన్చార్జ్ ఈ మాఫియాలో మరో ముగ్గురు కట్టా సురేంద్ర నాయుడు, జనార్ధన్ రావ్ చంద్రబాబు, లోకేష్ లతో సత్సంబంధాలు లేవా అని ఆరోపించారు.మా హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నడిచాయి, క్యూఆర్ కోడ్ ద్వారా నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిపాము అని స్పష్టం చేశారు. అలాంటిది అక్రమ మద్యం కుంభకోణం మోపో మా వారిని జైలు పాలు చేశారు అని పేర్కొన్నారు.నేడు పట్టుబడ్డ వారు మా పార్టీ వారు కాదని వాదిస్తున్నారు అని అన్నారు. దొంగ దొరికితే వైసిపీ కోవర్టు అంటూ డ్రామాలు ఆడటం పరిపాటిగా మారింది అని అన్నారు. చంద్రబాబు నాయుడు నోటిలో రానురాను అబద్దాలు మితిమీరిపోయాయని, జయచంద్ర వైసిపీ కోవర్ట్ అంటే ఎలా టికెట్ ఇచ్చాడో సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు.నేడు మీ పార్టీలో ఎమ్మెల్యేలు, మంత్రులుగా వున్న మా పార్టీ నుండి వచ్చిన వారు అందరూ కోవర్టులేనా..? అని నిలదీశారు.తప్పు చేసి దొరికిపోతే ఏదో ఒక డైవర్షన్ పాలిటిక్స్ చేయడం పరిపాటిగా మారిందన్నారు.ఏపిలోని ఇబ్రహీంపట్నం, ఏలూరు, అనకాపల్లిలో కూడా నకిలీ మద్యం తయారీకి ఆఫ్రికాకి లింకేంటి అని ప్రశ్నించారు.రాష్ట్రంలో బెల్ట్ షాపులపై ఎక్కడా చర్యలు లేవని, బెల్ట్ షాపులు నడుస్తున్నది టిడిపీ నేతల కనుసన్నల్లో అని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో నకిలీ మద్యం యూనిట్స్ వున్నాయని,మా వారిపై అక్రమ మద్యం కేసు పెట్టి ఆధారాలు లేకుండా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు అని తెలిపారు. నకిలీ మద్యం తయారీ పై ఎందుకు సిబిఐ ఎంక్వరీ వేయడం లేదు అని ప్రశ్నించారు.నెల్లూరులో నిజాలను ప్రచురించిన సాక్షి పేపర్ పై అక్రమ కేసులు మోపారు అని పేర్కొన్నారు. కలిగిరి సాక్షి రిపోర్టర్ ఇంటిపై ఎక్సైజ్ దాడులు చేయించారన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

# రేషన్ బియ్యం అక్రమార్కులపై పీడీయాక్ట్ నమోదు చెయ్యాలి

**నుడా చైర్మన్ కోటంరెడ్డి ..**

**నెల్లూరు, అక్టోబర్ 11 :**

పేదల బియ్యాన్ని బొక్కేస్తున్న పంది కొక్కులపై పీడీ యాక్ట్ నమోదు చెయ్యాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. వారికి సహకరిస్తున్న సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు.పేదల బియ్యాన్ని అడ్డంగా దోచుకుంటున్న పంది కొక్కులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇటీవల సుభాని నగర్ లో పట్టుపడ్డ లారీలలో రేషన్ బియ్యం ఉంటే.. కేవలం రెండు లారీల్లోనే రేషన్ బియ్యం ఉన్నాయి అంటూ మిగిలిన లారీలు వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహేష్ రెడ్డి పై మాత్రమే కేసు పెట్టారని.. అతనొక దళారీ మాత్రమేనని.. సూత్రధారిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యేలువ్యతిరేకిస్తున్నప్పటికీ రేషన్ మాఫియా అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోందన్నారు. సివిల్ సప్లై అధికారులు జాయింట్ కలెక్టర్ ను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పిడిఎస్ రైసునునెల్లూరులో రీసైక్లింగ్చేసిచెన్నైకితరలిస్తున్నారని అన్నారు.రేషన్ మాఫియా వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు.సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి చెడ్డ పేరు వచ్చేలా ఎవరు వ్యవహరించిన ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.సివిల్ సప్లై మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్ తో లోతుగా దర్యాప్తు చేయించాలని.. జిల్లాలోని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబులు ఇద్దరూ అవినీతిని ఒప్పుకోరనికొందరు అధికారుల అవినీతి వల్లే పిడిఎస్ రైస్ అక్రమార్కులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న తాను ఎప్పుడు ప్రజాపక్షమేనని కోటంరెడ్డి అన్నారు. నెల్లూరు ప్రకాశం చిత్తూరు జిల్లాలోని పిడిఎస్ రైసు డాన్ స్మగ్లింగ్ చేస్తున్నాడని.అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్న పందికొక్కుపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అక్రమ రవాణాలో తానే స్వయంగా అడ్డుకుంటారని కోటంరెడ్డి హెచ్చరించారు.


మీడియాతో మాట్లాడుతున్న కోటంరెడ్డి

# వృద్ధాశ్రమంలో భోజనాలు పంపిణీ

**గూడూరు, అక్టోబర్ 11 :**

గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండోవ శనివారం క్రమం తప్పకుండా ఇస్తున్న విధంగా శనివారం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి పీఠం గాలిపాలెం,మెడనూరు సురేష్ రెడ్డి ు ఆయన సతీమణి శ్రీమతి శాంతి సహాయ సహకారాలతో భోజన అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల రెండవ శనివారం క్రమం తప్పకుండా ఆశ్రమంలో వృద్ధులకు భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ వద్ద ఆశ్రమాన్ని ప్రగతి సేవా సంస్థ దత్తతగా తీసుకొని ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలన్నా ముందుండి వాటిని నెరవేరుస్తుందని వృద్ధులను బాగా చూసుకుంటున్న నిర్వాహకురాలు కళ్యాణిని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు కే ఆర్ ఎం ,కరిముల్లా, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, డివిఎంసి సభ్యులు వెంకటేశ్వరరావు, డిష్ నాగరాజు ,వెంకట్రావు ,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వృద్ధాశ్రమంలో భోజనాలు అందించిన మెడనూరు సురేష్ రెడ్డి, శ్రీమతి శాంతి దంపతులు

# జిల్లా కోర్టులో మొక్కలు నాటినహైకోర్టు న్యాయమూర్తి

**నెల్లూరు, అక్టోబర్ 11 :**

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాసులు నెల్లూరు పర్యటనను పురస్కరించుకొని స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం మొక్కలను నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కమిషనర్ ను అభినందించి సన్మానించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి కమిషనర్ కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జ్ జి. శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ అజిత, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# కామాక్షమ్మ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడండి

**జొన్నవాడ దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం.. వేమిరెడ్డి దంపతులు..**

**నెల్లూరు, అక్టోబర్ 11 :**

శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఆలయ కమిటి ప్రమాణ స్వీకారం సందర్భంగా జొన్నవాడ గ్రామానికి విచ్చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లకు ఆలయ పాలక వర్గ మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి దంపతులను పుష్ప గుచ్చాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. . వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మేళ తాళాలతో అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వేమిరెడ్డి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సమక్షంలో కామాక్షితాయి అమ్మవారి ఆలయ ఛైర్మెన్ గాతిరుమూరు అశోక్ రెడ్డిల తోపాటు మరో 12 మంది పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు వసతులు, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కామాక్షి అమ్మవారి ఆలయ కమిటి పాలక మండలి సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆలయ సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని కోరారు. ఆలయ పాలక మండలి విధులకు సంబంధించి ఆమె వివరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలిగా తన అనుభవాలను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జొన్నవాడ ఆలయ పాలకవర్గానికి తెలిపారు.ఆలయ పవిత్రత కాపాడే విషయంలో దేవస్థాన కమిటి ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.కమిటీ సభ్యులు నిస్వార్ధంగా సేవా భావంతో ఆలయ అభివృద్ధికి పాటు పడాలని ఆమె ఆదేశించారు. అమ్మవారి ఆలయ ఆస్థుల రక్షణతో పాటు గతంలో ఆక్రమణలకు గురైన ఆస్థులను స్వాధీనం చేసుకునే దిశగాఆలయ కమిటి కృషి చేయాలని కోరారు. కామాక్షమ్మ అమ్మవారి ఆశీసులతోనే తాను ఎమ్మెల్యేగా విజయం సాధించానని అమ్మవారి అనుగ్రహంతో ఆలయ పాలక మండలి సభ్యులుగా అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతమన్నారు. అర్చకులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాలకు తావివ్వకుండా నిస్వార్ధంగా పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆలయ కమిటి సభ్యులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ శ్రీ కామాక్షితాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట నాయకులు కర్నాటి ఆజనేయులు రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ పెంచలయ్య, బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, విడవలూరు,ఇందుకూరు పేట మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ , గుత్తా శ్రీనివాసులు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏటూరి శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, సర్పంచులు యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి


వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులను గజమాలతో సత్కరించిన పాలకమండలి సభ్యులు

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్..**

**గూడూరు, అక్టోబర్ 11 :**

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.19,46,845 చెక్కులను శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. గూడూరుకి చెందిన ఆటా నాగేశ్వరావుకు రూ. 32,100, నలజలమ్మ వీధికి చెందిన బెజవాడ అశోక్కు రూ.1,09,551, తూర్పు వీధి పట్టణం కొత్తపల్లి వినోద్ కుమార్కు రూ. 45,013, అశోక్ నగర్, మంగళపురు కృష్ణయ్యకు రూ.20,524, గాంధీనగర్, పలువాడి రామసుబ్బారావుకు రూ.1,01,266, నలజలమ్మ వీధి, విలిది రామ సీతకు రూ. 35,000, నలజలమ్మ వీధి, పట్టణం నారాయణ మునికృష్ణకు రూ.73,263, రాణిపేట, తిరుమూరు లలితమ్మకు రూ.45,933, తూర్పు వీధి,షేక్ నుజాహత్కు రూ. 45,786, పిఎస్ఆర్ పార్క్ స్ట్రీట్, పెనబాక శ్రీనివాసులుకు రూ. 20,541, అశోక్ నగర్, మంగపతి వంశీ కృష్ణకు రూ. 1,53,094, కరణాల వీధి, గుర్రం అరుణమ్మకు రూ.1,40,000, తూర్పు వీధి, గూడూరు మండలంకు చెందిన కారుమంచు మాధవికి రూ. 27,114, చెన్నూరు గ్రామం, బిల్లు సీనయ్యకు రూ.30,000, కాంద్ర గ్రామం, ఉడత పోతురాజుకు రూ. 56,441, నెల్లటూరు గ్రామం కుంభ వెంకటస్వామికి రూ. 51,150, చెన్నూరు గ్రామం,పెరుబోయిన సుదీప్తికి రూ.27,000, కందలి గ్రామం, బుజ్జా నాగమ్మకు రూ. 23,920, వెందోడు గ్రామం, చిల్లకూరు మండలంకు చెందిన షేక్ జరీనాకు రూ. 30,028, పాలిచెర్లవారి పాలెంగ్రామం, చిల్లకూరు ఎలికంటి చెంగయ్యకు రూ.30,514, ఒడూరు గ్రామం, కోట మండలంకు చెందిన బేతపూడి సుధాకర్కు రూ. 87,226, చెందోడు, జింకల బాబుకు రూ. 42,276, తిమ్మానాయుడు పాలెం, కొమారి పూజిత్కు రూ. 43,582, వీర రెడ్డి సత్రం, కోటా ఉదయగిరి సుజాతకు రూ. 40,000, జరుగుమల్లి, తిరుమూరు వెంకటేశ్వర్లుకు రూ.50, 902, కొక్కుపాడు, వావీటి పసుపతి ఈశ్వరావుకు రూ. 54,790, తూర్పు వీధి, చల్ల కోటమ్మకు రూ. 42,450, విద్యానగర్, కుమారి శ్రీనివాసులుకు రూ. 31,850, తిన్నెలపూడి, శ్రీనివాసులు రౌతుకు రూ. 42,000, తిన్నెలపూడి, పంగమాల శ్రావణి కుమారికి రూ. 25,574, వాకడు, ఇన్నామల హేమలతకు రూ. 40,415, బాలిరెడ్డి పాలెం, చిట్టమూరు మండలంకు చెందిన గుండాల నరేంద్రకు రూ. 30,541, యాకసిరి, పాముల వెంకటయ్యకు రూ. 21,972, కోగిలి, మీజూరు సురేంద్రకు రూ. 25,166, కోగిలి గ్రామం, గోవిందు పెద్ద వెంకటయ్యకు రూ. 1,47,427, గ్రామం, యన్నం జయ కుమార్కు రూ. 30,000, యాకసిరి గ్రామం, వెలుగు కృష్ణయ్యకు రూ. 47,100, పేరంటాలమిట్ట గ్రామం, కావలి శ్రీనివాసులుకు రూ. 24,447, కొక్కుపాలెం,గ్రామం, పిట్టి ప్రకాష్కు రూ. 20,933 అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.


లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్


లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

# 13న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నేతల పిలుపు..**

**పెద్దపప్పూరు, అక్టోబర్ 11:**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయిపై జరిగినొ దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నేతలు పిలుపునిచ్చారు. పెద్దపప్పూరు మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం శనివారం రామలింగేశ్వర స్వామి మినీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపప్పూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెద్దిరాజు మాదిగ అధ్యక్షత వహించగా జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, విశిష్ట అతిథులుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆదినారాయణ మాదిగ, తాడపత్రి నియోజకవంర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఏం పెద్దింలలాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ చిన్న సుబ్బారావు మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 13వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 17న అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు జరపాలని, ఈనెల 23 చలో అమరావతి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజవర్గం ప్రధాన కార్యదర్శి పసల కంబగిరి మాదిగ, తాడిపత్రి మండల ఎంఎస్పి అధ్యక్షుడు పవన్ కుమార్ మాదిగ , పెద్దపప్పూరు మండలం ఎంఎస్పి అధ్యక్షుడు గోపాల్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకుడు చింతా పురుషోత్తం, చాగల్లు నాగేశ్వరరావు ,మాల కొత్తపల్లి బుజ్జి, కుమ్మిత మల్లయ్య, అల్లు. శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆదినారాయణ


కార్యకర్తలకు వివరిస్తున్న ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆదినారాయణ


దేవాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు

# విజయ గణపతి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**వేమిరెడ్డి దంపతులు ..**

**నెల్లూరు, అక్టోబర్ 11:**

దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుందని వేమిరెడ్డి దంపతులు అన్నారు. నెల్లూరు నగరం జేమ్స్ గార్డెన్లో సుధామాధవ్ మిత్రమండలి ఆధ్వర్యంలో తలపెట్టిన విజయగణపతి ఆలయ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. వేద పండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన శంఖుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు ఆలయ పునాదికి తొలి ఇటుక వేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుందని పేర్కొన్నారు. గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డాక్టర్ పోకల రవి, జనసేన నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 13న జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లాకు రాక

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..**

**నెల్లూరు, అక్టోబర్ 11 :**

జాతీయ మానవహక్కుల కమీషన్ ఈనెల 13 నుండి 16వ తేది వరకు జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణ విభాగానికి చెందిన కుల్బీర్ సింగ్, యతిప్రకాశ్ శర్మ, సంజయ్ కుమార్లతో కూడిన బృందం ఈ నెల 13 నుండి 16వ తేదీ వరకు , అల్లిమడుగు పంచాయతీని సందర్శించి విచారణ నిర్వహించనున్నారు. ఈ విచారణ సందర్భంగా, బృందం అల్లిమడుగూ గ్రామపంచాయతీ, ఆర్.ఎస్.ఆర్.ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు జిల్లాలోని ఇతర సంబంధిత ప్రదేశాలను సందర్శిస్తుంది. సందర్శనలో భాగంగా,బృందం సంబంధిత వర్గాలు, ప్రభుత్వ సంస్థలు, అధికారుల నుండి నివేదికలను స్వీకరరించనుందని కలెక్టర్ తెలిపారు.


సుధారాణిని సన్మానిస్తున్న కైలాసం శ్రీనివాసులు రెడ్డి, లావణ్య దంపతులు

# రామాయణం సుధారాణికి శుభాకాంక్షలు తెలిపిన కైలాసం

**నెల్లూరు, అక్టోబర్ 11 :**

జొన్నవాడ "శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నూతన ట్రస్టు బోర్డు మెంబర్గా ప్రమాణ స్వీకారం చేసిన రామాయణం సుధారాణికి ఇందుకూరుపేట మండల ఉపాధ్యక్షులు కైలాసం లావణ్య మరియు ఇందుకూరుపేట బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఏజిటియుపిఎస్ఎస్ అనంత జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**అనంతపురం రూరల్, అక్టోబర్ 11 :**

అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం-ఆంధ్రప్రదేశ్ (ఏజిటియుపిఎస్ఎస్-ఏపీ) అనంతపురం జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా చిగిచెర్ల నాగరాజు(టీచర్)ను, ప్రధాన కార్యదర్శిగా పెరవలి రమేష్(టీచర్)ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. శనివారం అనంతపురంలోని విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన "గాండ్ల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమం అనంతరం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేడికుర్తి రెడ్డి రమేష్ సంయుక్తంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ప్రకటించారు. అలాగే, ఇప్పటివరకు అనంత జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించిన జి.నరసింహుడు(టీచర్)ను రాష్ట్ర కార్యవర్గానికి తీసుకున్నారు. వీరితో పాటు ఏజిటియుపిఎస్ఎస్ అనంత జిల్లా కార్యవర్గంలోకి ఆదిశేషు(టీచర్)ను తీసుకుంటూ ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గంలో తీర్మానించారు. అలాగే జేఏసీ కార్యవర్గంలోకి ముత్యాల ఆదినారాయణను తీసుకునేలా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాలసముద్రం విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే పురుషోత్తమ కుమార్ (కేపీ.కుమార్), జిల్లా కోశాధికారి సూర్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు బసవరాజు, మల్లికార్జున, మహిళ ప్రతినిధులు కాలసముద్రం రత్నమ్మ, బచ్చల శైలజ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ సహస్ర బల్లెడ

## యూనివర్సల్ ఆర్టిస్ట్ అవార్డు విజేత లక్ష్మీ సహస్ర బల్లెడ

*జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ..*

**పాతపట్నం, అక్టోబర్ 11:**
ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కళారత్నం ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్ సొసైటీ నిర్వహించిన జాతీయ స్థాయి ఆర్ట్ కాంపిటీషన్లో పాతపట్నం ఆక్స్ఫర్డ్ హై స్కూల్ విద్యార్థిని బల్లెడ లక్ష్మీ సహస్ర అసాధారణ ప్రతిభ ప్రదర్శించి "యూనివర్సల్ ఆర్టిస్ట్ అవార్డు"కు ఎంపికైంది. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఆన్‌లైన్ ఆర్ట్ పోటీల్లో పలు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో లక్ష్మీ సహస్ర తన సృజనాత్మక చిత్రకళా ప్రతిభతో జడ్జీలను ఆకట్టుకుంది. ఆమె చిత్రంలో ప్రకృతి, భావోద్వేగం, సృజనాత్మక దృష్టికోణం సమన్వయంగా ప్రతిబింబించాయని నిర్వాహకులు ప్రశంసించారు. ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఆమె విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "లక్ష్మీ సహస్ర వంటి విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభకు నిదర్శనం. ఇలాంటి విజయం మరెందరికో ప్రేరణగా నిలుస్తుంది," అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. లక్ష్మీ సహస్ర తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు కూడా ఈ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



లక్ష్మీ సహస్ర గీసిన చిత్రం

## సామాన్య ప్రజలు జీవించేలా ఆర్థిక వ్యవస్థలు

**రామకుప్పం, అక్టోబర్ 11:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలు జీవించేలా ఆర్థిక వ్యవస్థలను ప్రక్షాళన చేసిందని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో జీఎస్టి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సమాజంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అభివృద్ధి చందేందుకు ఎలక్ట్రికల్స్, ద్విచక్ర వాహనం, ట్రాక్టర్లు, రైతులకు ఎరువులు, పురుగుమందులు, తదితరాలపై పన్నుల భారాన్ని తగ్గించిన ఘనత కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకి తక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్, నేతలు రవి రెడ్డి, నాగభూషణం, సుబ్రి, మురళీమోహన్, మురళి, నిసార్ తదితరులు పాల్గొన్నారు.


జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న నేతలు

## టిడిపి కార్యకర్త మృతికి ఆర్థిక సహాయం

**రామకుప్పం, అక్టోబర్ 11:**
మండలంలోని బందార్లపల్లి పంచాయతీ కృష్ణానగర్ కాలనీకి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త గంగప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం కూటమి నేతలు ఆయన భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చులకు గాను పది వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. తమ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ సర్పంచ్ పెరుమాళ్, నేతలు చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మురళీమోహన్, గిరిబాబు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న ఆనంద రెడ్డి, తదితరులు

# అమరజ్యోతి పాఠశాలలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం

**పాతపట్నం, అక్టోబర్ 11:**
.పాతపట్నం అమరజ్యోతి పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం విద్యార్థుల విద్యా ప్రగతికి ఒక కొత్త దిశను చూపింది. సాధారణ పరామర్శ కార్యక్రమంలా కాకుండ ఇది ఒక ఆత్మపరిశీలన, మార్గదర్శక చర్చా వేదికగా మారింది. విద్యా ప్రగతిపై సమీక్ష: ఇప్పటి వరకు విద్యార్థులు సాధించిన ఫలితాలు, పరీక్షలలో ప్రదర్శించిన ప్రతిభ, క్రమశిక్షణ, హాజరు, రోజువారీ చదువు పట్ల ఉన్న నిబద్ధత మొదలైన అంశాలపై ఉపాధ్యాయులు విశ్లేషణాత్మకంగా చర్చించారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులో ఎదురయ్యే సమస్యలను వివరించగా, ఉపాధ్యాయులు వాటికి తగిన మార్గదర్శక సూచనలు ఇచ్చారు. తల్లిదండ్రుల పాత్రపై చర్చ: తల్లిదండ్రులు విద్యార్థుల చదువులో ఎంతవరకు భాగస్వామ్యం కావాలో, పిల్లల దినచర్యను పర్యవేక్షించడం ఎంత ముఖ్యమో ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకే దిశగా నడిస్తేనే విద్యార్థులు సమతుల్య అభివృద్ధిని సాధిస్తారు. ప్రతి విద్యార్థి ఒక విత్తనం లాంటివాడు ఎదానికి నీరు, వెలుతురు, శ్రద్ధ అన్నీ సమానంగా అందితేనే పండు ఫలిస్తుంది," అని అన్నారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపు: సమావేశంలో విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో ఉపాధ్యాయుల సూచనలు వినడం,తమలోని బలహీనతలను గుర్తించడం ద్వారా కొత్త ఆత్మవిశ్వాసాన్ని పొందారు. విద్యార్థులలో "నేను చేయగలను" అనే ధైర్యం పెంచడం ఈ సమావేశం ముఖ్య ఫలితంగా మారింది. విద్యా నాణ్యత వైపు పాఠశాల దృష్టి: అమరజ్యోతి పాఠశాల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్‌పై దృష్టి సారించి ప్రతీ నెలా తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చింది. పాఠశాల పట్ల తల్లిదండ్రుల విశ్వాసం, ఉపాధ్యాయుల కృషి కలిసొచ్చి ఈ పాఠశాలను స్థానిక స్థాయిలో ఆదర్శంగా నిలిపాయి. ఇలాంటి సమావేశాలు కేవలం పాఠశాల కార్యక్రమాలుగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో మైలురాళ్లుగా నిలుస్తాయి. పాతపట్నం అమరజ్యోతి పాఠశాల నిర్వహించిన ఈ కార్యక్రమం, గ్రామీణ ప్రాంత విద్యా వ్యవస్థలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమన్వయం ఎంత ముఖ్యమో మరోసారి నిరూపించింది.



.పాతపట్నం అమరజ్యోతి పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

# రాష్ట్రంలో పెరిగిన మద్యం సిండికేట్లు, నకిలీ మద్యం దందాలు

### మద్యం వ్యాపారం వెనుక అధికార యంత్రాంగం, టీడీపీ నాయకులు.. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

**పాతపట్నం, అక్టోబర్ 11:**
రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమగా మారి ప్రజల ప్రాణాలు తీస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డిశాంతి మండిపడ్డారు. రాష్ట్రంలో మద్యం సిండికేట్లు, రాజకీయ నాయకులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాల నిర్వాహకులు, ఎక్సైజ్ అధికారుల మధ్య ఎంతటి అనుబంధం పెనవేసుకుపోయిందో చెప్పేందుకు తాజాగా వెలుగుచూసిన రెండు ఘటనలే సాక్ష్యాలన్నారు. ఎక్కడో అటవీ ప్రాంతాల్లో నాటుసారా తయారు చేస్తుంటే గుర్తించి మరీ దాడులు నిర్వహించే అధికారగణానికి నగరాలు, పట్టణాల నడిబొడ్డున ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని మరీ నకిలీ మద్యం తయారు చేసి, మద్యం దుకాణాలు, బార్లు, బెల్టు షాపులకు తరలించి అమ్ముతున్నా తెలియదనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎక్సైజ్ అధికారులు, టీడీపీ నాయకుల వెన్నుదన్ను లేకుండా ఇది సాధ్యం కాదని స్పష్టం చేశారు. నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఎక్సైజ్ అధికారులకు కనిపించక కాదు. కాసుల మత్తులోనే ఆ దందాకు సహకరించారనేది స్పష్టమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ ఆధీనంలో దుకాణాలు ఉండేవి. ఫ్యాక్టరీలు తయారీ దగ్గరనుంచి కింద సప్లై వరకూ ప్రతిచోటా చెక్ ఉండేది. కల్తీ మద్యాన్ని మధ్యలో చొప్పిచండం అసంభం. టీడీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఒక కుటీర పరిశ్రమలాగా తయారై, అన్ని ప్రాంతాలలో యథేచ్ఛగా ఉత్పత్తి అవుతోంది. ఇవాళ ప్రతి నాలుగైదు బాటిళ్లలో కూడా ఒక కల్తీ మద్యం బాటిల్ ఉంటోంది. ఇది ప్రజల ప్రాణాలను హరిస్తున్నటువంటి భయంకరమైన పరిస్థితులు సృష్టిస్తోందన్నారు.
"రాష్ట్రంలో టీడీపీ పాలనలో మద్యం ఏరులై పారుతోంది. ఇటువంటి అడ్డూ అదుపులేని మద్యం విక్రయాల వలన అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. ఇంటిలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. సంపాదన అంతా మద్యం కోసమే ఖర్చు కావడం వలన కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి. ఆరోగ్య పరిస్థితి దినదిన గండంగా మారుతున్నాయి. నాణ్యత లేని, కల్తీ మద్యం సేవించడం వలన ప్రజల ఆరోగ్యం విషమిస్తోంది, అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసిది, బెల్టుషాపుల్లో తనిఖీలు చేసిది. పర్మిట్ రూమ్స్ లో తనిఖీలు చేసేది. కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు. నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్తం కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు. అలా ఎందుకు జరగలేదన్నారు. కారణం దీనికి గ్యాంగ్ లీడర్ చంద్రబాబునాయుడే అన్నారు. తక్షణమే టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

# ప్రజా సేవకుడు మాజీమంత్రి పెద్దిరెడ్డి

### ప్రజల గుండెల్లో చిరస్మరణీయం.. రాయలసీమలో పెద్దాయనకు బ్రహ్మరథం.. నిండు నూరేళ్ళు ప్రజాసేవలు కొనసాగించాలి.. వైసీపీ ఇన్‌చార్జ్ నిస్సార్ అహమ్మద్.. ఘనంగా జన్మదిన వేడుకలు..

**మదనపల్లె, అక్టోబర్ 11 :**
ప్రజా సేవకుడు, నమ్మిన వారికోసం నడిచి వచ్చే గొప్ప నాయకుడు మాజీమంత్రి పెద్దిరెడ్డి. నాయకులు, కార్యకర్తలు అభిమానంగా పిలుచుకునే పెద్దయినే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఆయన జన్మదినం పురస్కరించుకొని శనివారం పుట్టినరోజు వేడుకలను స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట యువనేత హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్ కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. నిండు నూరేళ్ళ ప్రజా సేవలో అంకితమై, సుఖసంతోషాలతో వుండాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు. అదేవిధంగా మాజీమంత్రి, పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా వాడవాడలా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్, వైసీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండ్లూరు షమీం అస్లాం, మునిసిపల్ చైర్మన్ వరపన మనుజారెడ్డి, వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పేద ప్రజల సేవే పరమావధిగా సేవలందించే.. పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిరకాలం ప్రజాసేవలో వుండాలని ఆకాంక్షించారు. పిలిస్తే పలికే నాయకుడుగా, నాయకులు, కార్యకర్తల కోసం నడిచి వచ్చే దేవుడుగా అభివర్ణించారు. 40 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఓటమి ఎరుగని నాయకుడుగా నిలిచిపోయాడని కొనియాడారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ఎవరూ ఎన్ని ఇబ్బందులు పెట్టినా చిరునవ్వుతో ఎదుర్కొని నిలబడిన ధీరుడని అన్నారు. రాయలసీమ రాజకీయంలో పట్టుకలిగి, ఓటమి ఎరుగని నాయకుడుగా నిలిచారని కొనియాడారు. అదే తరహాలో ఆయన వారసుడు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి మాజీ సీఎం జగనన్నకు అత్యంత సన్నిహితునిగా గుర్తింపుకలిగి ఉండటం కూటమి నేతలు టార్గెట్ చేస్తూ అక్రమకేసులు బనాయించి జైలుకు పంపడం హేయమైన చర్య అన్నారు. కూటమి ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజా ఆయుధం కలిగిన జగన్, మిథున్‌రెడ్డిని ఏమీచేయలేయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ములకలచెరువు మండలం నకిలీ మద్యానికి నిలచి రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం విక్రయాలు సాగించడం, అవి పట్టపగలే బయటపడినా.. కేసున నీరుగార్చేయత్నంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వంలో పని చేయడం అదృష్టం అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి, అల్లా, జీసస్ ఆశీస్సులు ఎల్లప్పుడూ వుండాలని, నిండు నూరేళ్ళ ఆయురారోగ్యలతో, సుఖసంతోషాలతో వుండాలని భగవంతున్ని ప్రార్థించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాజీమంత్రి పెద్దిరెడ్డి జన్మదినం కేక్ కట్ చేస్తున్న వైసీపీ నేత నిసార్ అహమ్మద్, నాయకులు


పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం పురస్కరించుకొని అన్నదానం చేస్తున్న వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్

# మద్యం షాపులు, బార్లలో తనిఖీలు

**పాతపట్నం, అక్టోబర్ 11:**
రాష్ట్రంలో నూతన మద్య విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యమును అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయి ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు ప్రతి స్టేషన్ పరిధిలో మద్యం షాపులు, బార్ల నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాక అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీ కి పంపించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు పాతపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్స్ స్టేషన్ పరిధిలో ఉన్న తొమ్మిది మద్యం దుకాణముల నుండి మొత్తం 85 నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగింది నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్నటువంటి మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్టుగా వెల్లడైంది. ఈ నెల కూడా మొత్తం 11 శాంపిల్స్ తీయడం జరిగింది. ఇక మీదట కూడా ప్రతి నెల అనగా అక్ అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుంది వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చని తెలియచేశారు..


మద్యం నాణ్యతపై తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

# విద్యార్థుల్లో మానసిక చైతన్యం పెంపొందిద్దాం

*ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు..*
*కౌన్సిలర్ ముద్దాడ మురళి..*

**పాతపట్నం, అక్టోబర్ 11:**
పాతపట్నం మండలం కొరసవాడ జెడ్పీహెచ్ పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ ముద్దాడ మురళి ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు. కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ "మానసిక ఆరోగ్యం మన జీవితం యొక్క పునాది. ప్రతి విద్యార్థి తన భావాలను భయపడకుండా వ్యక్తపరచాలి. ఒత్తిడిని సానుకూలంగా ఎదుర్కోవడం, పాజిటివ్ ఆలోచనలతో ముందుకు సాగడం విజయానికి తొలి అడుగు," అన్నారు. ఆయన విద్యార్థులకు భావోద్వేగ సమతుల్యత, సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం, కెరీర్ స్పష్టత వంటి అంశాలపై వివరించారు. చదువు ఒత్తిడి, పోటీ వాతావరణంలో కూడా మనసు స్థిరంగా ఉంచడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటికలు, పోస్టర్ ప్రదర్శనలు, స్లోగన్ కార్యక్రమాలు నిర్వహించి "తప్పు కాదు భావాలను చెప్పడం కూడా ధైర్యమే!" అనే నినాదంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ నినాదం విద్యార్థుల్లో విపరీతమైన స్పందనను తెచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రామారావు మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మానసిక ఆరోగ్యం బలపడితేనే విద్యా ఫలితాలు మెరుగుపడతాయి," అన్నారు. కౌన్సిలర్ మురళి సేవలతో పాఠశాల విద్యార్థుల్లో మానసిక అభివృద్ధి పట్ల ఆసక్తి, స్ఫూర్తి పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రూపొందించిన మానసిక ఆరోగ్య పోస్టర్లు, స్లోగన్లు ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతూ కెరీర్ కౌన్సిలర్ ముద్దాడ మురళి. ప్రధానోపాధ్యాయులు ఎం. రామారావు, ఉపాధ్యాయులు

# అన్ని వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..

**పాతపట్నం, అక్టోబర్ 11:**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల వారి అభ్యున్నతకై అహర్నిశలు కృషి చేస్తోందని పాతపట్నం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు అన్నారు. వివోఏ లపై మూడేళ్ల కాలపరిమితిని నిలుపుదల చేయడంపై ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ని కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి ధన్యవాదాలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వంపై పాతపట్నం వివోఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివోఏ లకు మూడేళ్ల కాల పరిమితి నిలుపుదల చేయడం శుభసూచకమని అలాగే రానున్న రోజుల్లో మరింత ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలు చేపడతామన్నారు.


ఎమ్మెల్యే మామిడి గోవిందరావును కలిసిన వివోఏలు

# చెల్దిగానిపల్లిలో బంగారం చోరీ

**రామకుప్పం, అక్టోబర్ 11:**
మండలంలోని చెల్దిగానిపల్లి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు బంగారు చోరీ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల, పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పెద్దన్న కుమారుడు జిపి గోవర్ధన్ కుటుంబ సభ్యులు కలిసి దినచర్యగా ఉదయం తమ పంట పొలాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి పంట పొలాలకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో వ్యవసాయం పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు బద్దలు కొట్టి దుండగులు ఇంటిలోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువా, సామాగ్రి చిందర వందర చేసి సుమారు 300 గ్రాముల బంగారం చోరీ జరిగినట్లు పేర్కొన్నారు. ఇంటి ఆవరణలో అనుమానితంగా సంచరిస్తున్న వ్యక్తిని సిసి కెమెరా పుటేజీల ఆధారంగా కుటుంబ సభ్యులు రామకుప్పం పోలీసులకు సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన పరిసరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట మోహన్ తెలిపారు.


సీసీ కెమెరాల పుటేజీలో అనుమానంగా సంచరిస్తున్న వ్యక్తి

# ఘనంగా యోచిత జన్మదిన వేడుకలు

**గంగవరం, అక్టోబర్ 11:**
గంగవరం మండల కేంద్రంలోని రిమ్మర్స్ పాఠశాలలో మండల టీడీపీ యువనాయకులు ప్రభాకర్ కుమార్తె యోచిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు పంచిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆలకుప్పం రాజన్న, నాయకులు మురళి, సతీష్ నాయుడు, హేమంత్, బాలాజీ, అశోక్ పాల్గొన్నారు.


నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# నిండుకుండలా కొండారెడ్డి చెరువు

**తలుపుల, అక్టోబర్ 11:**
తలుపుల మండలంలోని పురాతన కొండారెడ్డి చెరువు నిండు కుండను తలపిస్తోంది. కదిరి ఎం ఎల్ ఎ కందికుంట వెంకటప్రసాద్ చొరవతో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా నదీ నీటిని మొదటి సారి గా కొండారెడ్డి చెరువు కు మళ్లించారు. అధికారులు కాలువకు పైపులు ఏర్పాటు చేసి కొండారెడ్డి చెరువుకు నీటిని మళ్లించారు. దీంతో కొండారెడ్డి చెరువు నీటితో నిండి ఒకటి రెండు రోజుల లో మరవ పోనుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొండారెడ్డి చెరువుకు నీరు వచ్చినందున తలుపుల గ్రామం లో వ్యవసాయ బోర్ల లో నీరు సమృద్ధిగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొండారెడ్డి చెరువుకు కృష్ణా నీటిని విడుదల చేయించి న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



నీటితో కళకళలాడుతున్న కొండారెడ్డి చెరువు

# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి

*కేజీబీవీ ప్రిన్సిపాల్ మున్వర్ జాన్ ..*

**రొళ్ల, అక్టోబర్ 11 :**
బాల్యవివాహాల నిర్ములనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ మున్వర్ జాన్ తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో శనివారం ఐసీడీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ మున్వర్ జాన్ మాట్లాడుతూ ఆడపిల్లల ను రక్షించాలి,చదివించాలి,వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈసందర్బంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు హాజరైనారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేజీబీవీ ప్రిన్సిపాల్ మున్వర్ జాన్



బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

# టిడిపి పట్టణ అధ్యక్షులు ఎం.కె చౌదరికి పరామర్శ

*యువనేత గుమ్మనూరు ఈశ్వర్..*

**గుత్తి, అక్టోబర్ 11:**
గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షులు ఎంకే చౌదరి అనారోగ్యం కారణంగా హాస్పిటలలో చికిత్స పొంది ఇంటి వద్ద ఉంటున్న విషయాన్ని తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ శనివారం ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రత్యక్ష రాజకీయాలలో తిరగాలని ఆకాంక్షించారు. ఎంకే చౌదరి తెలుగుదేశం పార్టీలో గత కొంతకాలంగా క్రియాశీలక కార్యకర్తగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడు. గుత్తి మండలంలో పార్టీ మరింత బలోపేతం కావాలంటే ఎం కె చౌదరి సేవల పార్టీకి మరింత అవసరం ఉందని ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ , మండల టిడిపి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎంకే చౌదరిని పరామర్శిస్తున్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్

# కనకదుర్గమ్మ ఆలయ కమిటీ మెంబర్‌గా జింక లక్ష్మీదేవి ప్రమాణ స్వీకారం

**తాడిపత్రి, అక్టోబర్ 11:**
విజయవాడ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయ పాలక మండలి సభ్యురాలుగా శనివారం జింక లక్ష్మీదేవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా జింక లక్ష్మీదేవి మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలో 36వ వార్డ్ కౌన్సిలర్‌గా ఉన్న తనను మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆశీస్సులతో శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయ పాలక మండలి సభ్యురాలుగా నియామితులైనానని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రమాణ స్వీకారం చేసిన జింక లక్ష్మీదేవి

# 18న శ్రీ ధన్వంతరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

*నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం, రాయలసీమ కన్వీనర్ యం. ధనుంజయ..*



**బెళుగుప్ప, అక్టోబర్ 11:**
నాయి బ్రాహ్మణుల ఆరాధ్యదైవం, ఆయుర్వేద మూల పురుషుడైన శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం ధనుంజయ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం ధనుంజయ పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీన శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వము జీవోను విడుదల చేయాలని, నాయి బ్రాహ్మణుల చిరుకాల కోరికను ప్రభుత్వము సానుకూలంగా స్పందించి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రభుత్వానికి వినతి పత్రములు అందజేశారన్నారు. శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతిని ఈనెల 18వ తేదీన జిల్లా కేంద్రాలతో పాటు అన్ని మండల కేంద్రాలలో స్థానిక నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఎం. ధనుంజయ పిలుపునిచ్చారు.



భగవాన్ శ్రీ ధన్వంతరి

# ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిశాము..

## గురువుల పదవీ విరమణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అపురూప కలయిక.

**అగళి, అక్టోబర్ 11:**
ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిసాము అంటూ గురువుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో అంటూ అపురూపంగా కలిసిన పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు మండల పరిధిలోని మధూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ లు కృష్ణమూర్తి రాజు చంద్రశేఖర్ నాయుడుల అధ్యక్షతన శనివారం ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ్, పాఠశాల సహాయకులు తిమ్మప్ప, పదవి విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో సందడిగా నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా అనేకమంది వక్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు దాసే గౌడ్ తిమ్మప్పలు వారు జన్మించిన ప్రాంతంలోనే ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడి వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఈ ప్రాంతానికి చెందిన వేలాది మంది పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారు జన్మించిన ప్రాంతంలోనే పదవి విరమణ పొందడం చేసుకున్న అదృష్టమని వారి సేవలను కొనియా డారు. తద్వారా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూలమాలలు వేసి శాలువ కప్పి మో మెంటోలు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు,ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దైవంతో సమానమని గురువులు నేర్పిన విద్యవల్లే ఈరోజు ఇతర రాష్ట్రాల సాఫ్ట్వేర్ ఇంజనీర్లు,వివిధ ఉద్యోగాలు స్థిరపడి ఎంతో సంతోషం గడుపుతున్నామని తెలిపారు,ఈ పాఠశాలలో 25 సంవత్సరాల కిందట చదివిన విద్యార్థులు ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక చోట చేరుకుని ఎంతో సంతోషంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ ఉండడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది, చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సాయం కింద తాము చదువుకున్న జిల్లా పరిషత్ పాఠశాలకు బ్యాచులవారిగా పూర్వ విద్యార్థులు వారి వారి శక్తానుసారం 30,000, 50,000 రూపాయలు విరాళంగా ప్రకటించి ఇవ్వడం జరిగింది. దీంతో పాఠశాల అభివృద్ధికి లక్షల రూపాయలు సమ కూరింది. చదువు చెప్పిన ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు అందరూ కలిసి విందు భోజనం ఆరగించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు ప్రస్తుత విద్యార్థులు తదితరులు వేలాదిగా తరలివచ్చి పాల్గొన్నారు.



జ్ఞాపికలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు





ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు, ( పూర్వవిద్యార్థులు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం

**రొళ్ల, అక్టోబర్ 11 :**
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికారులు రొళ్ల మండలం అలుపునపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వరప్రసాద్, గుడ్డుగురికి ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణిత ఉపాధ్యాయులు తిప్పేస్వామి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా వారిద్దరికీ అలుపునపల్లి క్లస్టర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయ బృందం చేత అలుపునపల్లి ఉన్నత పాఠశాల లో శనివారం అభినందన కార్యక్రమం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ పాల్గొని వారి సేవలను కొనియాడారు.

కాకి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుబాబు అలుపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి లతా మేడం వారిద్దరినీ అభినదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లస్టర్ సెక్రటరీ సుధాకర్ మాట్లాడుతూ ఈ ఇద్దరు ఉపాధ్యాయులు మిగతా వారికి ఆదర్శం గా నిలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తిప్పేస్వామి, ఆనంద్ కుమార్, ఆంజనేయులు, శ్రీకాంత్, ఉషారాణి, నీరజనవనీతం, బాషా, చైత్ర, గోవిందరాజులు, ఉమేష్, ఎస్ ఎం సి చైర్మన్ పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలను సన్మానించిన ఉపాధ్యాయులు



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఓ శ్రీధర్

# ప్రతి రంగంలో విజయం సాధిస్తున్న మహిళలు

## బత్తలపల్లి ఆర్‌డీటీ చిల్డ్రన్స్ హోమ్‌లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం.. ఆర్‌డీటీ డైరెక్టర్ హనుమంతప్ప..

**బత్తలపల్లి, అక్టోబర్ 11:**
నేటి సమాజంలో మహిళలు రాణించని రంగం అంటూ లేదని పురుషులతో సమానంగా వారు విజయాలు సాధిస్తున్నారని, వారు అడుగుపెట్టని, విజయం సాధించని రంగం లేదని ఆర్‌డీటీ రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్‌డీటీ ఫీల్డ్ కార్యాలయంలో గల చిల్డ్రన్స్ హోమ్‌లో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.?ముఖ్య అతిథిగా హాజరైన హనుమంతప్ప మాట్లాడుతూ, మహిళలు ఇంతగా రాణించడానికి కుటుంబం అందిస్తున్న తోడ్పాటే ప్రధాన కారణమన్నారు. బాలికలు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే, అది వారి కుటుంబానికే కాక యావత్ సమాజానికీ అభివృద్ధిని చేకూరుస్తుందని ఆకాంక్షించారు.?మహిళలు స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతోనే ఆర్‌డీటీ సంస్థ వారికి అధిక ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిల్డ్రన్స్ హోమ్ బాలికల సమక్షంలో కేక్ కటింగ్ చేసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు పుష్పలత, సరోజ, ఎల్లప్ప, గిరిరాజు, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



చిల్డ్రన్స్ హోమ్ బాలికలతో ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ హనుమంతప్ప

# కొల్లాపురి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలు

**రొళ్ల, అక్టోబర్ 11 :**
మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో శనివారం రత్నగిరి కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆశ్వీయుజ మాసంలో ఈ ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుంది. రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో పట్టంగా కూర్చోపెట్టిన రత్నగిరి కొల్లాపూర్ మహాలక్ష్మి ఉత్సవ మూర్తికి వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళలతో వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధలతో జ్యోతులను అర్పించారు. ప్రతి ఇంటా పండుగ వాతావరణంలో ఉత్సవాలను జరుపుకొన్నారు. అనంతరం ఆంజినేయ స్వామి దేవాలయం లోను ప్రత్యేక పూజలు జరిపించారు. ఈసందర్బంగా పలువురికి గ్రామస్థులు సన్మానించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.





అమ్మవారికి జ్యోతులు మోస్తున్న మహిళలు. గ్రామ పెద్దలకు సన్మానించిన గ్రామస్తులు



ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి ఉత్సవ మూర్తి



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం

**బత్తలపల్లి, అక్టోబర్ 11:**
ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చిత్రావతి నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ధర్మవరం ఆర్డీఓ మహేష్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నట్లు బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తెలిపారు.?శనివారం వేకువజామున ధర్మవరం ఆర్డీఓ మహేష్, రెవెన్యూ సిబ్బంది, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, పోలీసు సిబ్బంది సంయుక్తంగా మండలంలోని జ్వాలాపురం క్రాస్ వద్ద దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. అనంతరం బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లుఎస్సై సోమశేఖర్ తెలిపారు.



ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 11:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్టు నిర్వాహకులు సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ అమ్మగారు శ్రీమతి జయమ్మ వర్ధంతి సందర్భంగా శ్రీమతి నిర్మలమురళి, మనమడు చిరంజీవి కవీన్ ఆదిత్య సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. దాదాపు 150 మందికి పైగా అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, నబిరసూల్,చంద్రశేఖర్, రామకృష్ణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరుకోనకు పోటెత్తిన భక్తులు

**తాడిపత్రి, అక్టోబర్ 11:**
శ్రీ రంగనాథ స్వామి గోవిందా గోవిందాంటూ పోటెత్తిన భక్తుల నామస్మరణ నడుమ ఆలూరు కోన శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం శనివారం మారుమ్రోగిపోయింది. తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు కోనలో వెలిసిన శ్రీ రంగనాథస్వామికి శనివారం పునస్కరించుకొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం ఆకుపూజతో ప్రత్యేకంగా అలంకరించి, విశేష పుష్పాలంకరణ గావించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శ్రీ రంగనాథ స్వామి దర్శన భాగ్యం కల్పించారు.



# ఎంగేజ్‌మెంట్ .. పెళ్లి..సీక్రేట్

వారం రోజులుగా సోషల్ మీడియాను ఓ వార్త కుదిపేస్తోంది. రష్మిక, విజయ్ దేవరకొండ ఎంగేజ్ మెంట్ జరిగిందని.. ఫిబ్రవరిలో పెళ్లి అంటూ ఒకటే రూమర్లు. సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకు ఇదే వైరల్ అవుతోంది. కానీ ఈ జంట మాత్రం సైలెంట్ గా ఉంటుంది. తమకు అసలు ఎంగేజ్ మెంట్ అయిందో లేదో అనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వట్లేదు. ఎలాంటి ఫొటోలు బయటకు రాకుండానే ఈ వార్తలు దేశ వ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. పెళ్లి విషయంలో ఎందుకు ఇంత సస్పెన్స్‌గా ఉంచుతున్నారో ఎవరికీ అర్థం కావట్లేదు. కనీసం తమ అభిమానుల కోసమైనా.. ఎంగేజ్ మెంట్ గురించి చెప్పొచ్చు కదా. అలా చెప్పకుండా ఎవరి సినిమాల్లో వారు బిజీగా ఉంటున్నారు. ఇన్ని రోజులు ప్రేమ విషయంలో ఎలాగూ సస్పెన్స్ మెయింటేన్ చేశారు. ఇప్పుడు ముఖ్యమైన పెళ్లి విషయంలో ఎందుకు ఇంత సీక్రెట్. వీళ్లు స్పందించికపోయేసరికి అసలు నిజంగా ఎంగేజ్ మెంట్ జరిగిందా లేదా అనే అనుమానాలు పెరుగుతున్నాయి. రకరకాల రూమర్లు వస్తున్నాయి. అక్టోబర్ 3న వీరి నిశ్చితార్థం జరిగిందని సన్నిహితులు వెల్లడించినట్లు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా వీరిద్దరూ ఉంగరాలు పెట్టుకొని కనిపించడంతో వీరి ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఇటీవల విజయ్ దేవరకొండ పుట్టపర్తి వెళ్లారు. అక్కడ ఆయన చేతికి బంగారపు ఉంగరం కనిపించడంతో అందరూ అది ఎంగేజ్‌మెంట్ రింగ్ అంటూ ఫొటోలు షేర్ చేశారు. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. తన అప్‌కమింగ్ సినిమా 'థామా'లోని 'నువ్వు నా సొంతమా' పాట గురించి అందులో రాసుకొచ్చారు. అందులో రష్మిక చేతికి వజ్రపు ఉంగరం కనిపించడంతో మరోసారి వీరి ఎంగేజ్‌మెంట్ వార్త వైరల్ అవుతోంది. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్‌హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ప్రస్తుతం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్నారు. ఇందులోనూ రష్మికనే కథానాయికగా కనిపించనున్నట్లు తెలుస్తోంది.





## మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

బిగిబి అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్

బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శు భాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.



## లక్ కోసం ఎదురు చూస్తున్న కృతి శెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం.

కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.



## ఓ రొమాంటిక్ డ్రామా

కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్‌గా బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది శ్రీనిధి శెట్టి. తెలుగులో నానితో హిట్ 3లో కలిసి నటించింది. ఈ భామ ప్రస్తుతం సిద్దుజొన్నలగడ్డతో రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయోలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది. తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్టు ఫీల్ అవుతారంది శ్రీనిధి శెట్టి . సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్ధు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి. ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్ధు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాతలతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానంది శ్రీనిధిశెట్టి.

## పవన్‌తో దిల్‌రాజు సినిమా

టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు.'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.